News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 04 | సంచిక :339 | ఖమ్మం | సోమవారం జనవరి 19, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## ఎన్టీఆర్ 30 వ వర్ధంతి - ఘాట్ వద్ద ప్రముఖుల నివాళులు



హైదరాబాద్, జనవరి 18: దివంగత నటుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు సహా పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. నినీ వినీలాకాశంలో ధ్రువతార, రాజకీయ కురుక్షేత్రంలో అజేయుడు ఎన్టీఆర్ అని చంద్రబాబు కొనియాడారు. తరతరాల చరిత్రను తిరగరాసిన ధీరోదాత్తుడని, తెలుగువారి ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు.
రెండు రూపాయలకు కిలో బియ్యం, సామాజిక భద్రతా పింఛన్లు, పక్కా ఇళ్ల నిర్మాణం, రైతులకు విద్యుత్, మండల వ్యవస్థతో స్థానిక స్వపరిపాలన, ఆడబిడ్డలకు ఆస్తి లో హక్కు, రాయలసీమకు సాగు, తాగునీటి ప్రాజెక్టులు లాంటి అనితరసాధ్యమైన సంక్షేమ, అభివృద్ధి పథకాలతో చరిత్ర గతిని మార్చిన ఆ మహనీయుడు మనకు ఆదర్శం అని అన్నారు. ఆయన వేసిన బాట మన అందరికీ అనుసరణీయమని చంద్రబాబు పేర్కొంటూ ఎక్స్(ట్విట్టర్)లో పోస్ట్ చేశారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద

-మిగతా2లో

# బ్రిటీషర్ల కంటే ఎక్కువ ప్రమాదం భాజపాతోనే..



- మోదీ సర్కారుపై పోరుకు దండు కడదాం
- వారిని గద్దె దించితేనే ప్రజాస్వామ్యం బతుకుతుంది
- సీపీఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభలో సీఎం రేవంత్‌రెడ్డి
- భాజపా అంటే బ్రిటిష్ జనతా పార్టీ అని మండిపాటు
- కాంగ్రెస్ పోరాటానికి కలిసి రావాలని కమ్యూనిస్టులకు పిలుపు



ప్రజాస్వామ్యాన్ని బతికించుకోవాలని కోరుకునే ప్రతి ఒక్కరూ దండు కట్టి మోదీ ప్రభుత్వంపై పోరాటం ప్రకటించాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. వారిపై కాంగ్రెస్ చేస్తున్న పోరులో కలిసి రావాలని కమ్యూనిస్టులకు

-మిగతా2లో



## మున్సిపల్ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్..

### మేడారం కేబినెట్ నిర్ణయాలు ఇవే !

తొలిసారి హైదరాబాద్ వెలుపల, మేడారంలో నిర్వహించిన కేబినెట్ భేటీ ముగిసింది. దాదాపు రెండున్నర గంటలపాటు జరిగిన భేటీలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఆదివారం (జనవరి 18) జరిగిన ఈ సమావేశంలో మున్సిపల్ ఎన్నికలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వటంతో పాటు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అవి:

**కేబినెట్ నిర్ణయాలు.. డీటెయిల్డ్‌ఎగా:**

**1. ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు:**
రాష్ట్రంలో పదవీ కాలం ముగిసిన 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో 2996 వార్డులు, డివిజన్లలో ఎన్నికలు జరపాల్సి ఉంది. డెడికేటెడ్ కమిషన్ నివేదిక ప్రకారం రిజర్వేషన్ల ప్రక్రియ కూడా పూర్తి అయింది. అందుకే ఫిబ్రవరిలోనే మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరిలో రంజాన్, శివరాత్రి పండుగలు ఉన్నందున ఎన్నికల ప్రక్రియకు ఇబ్బంది లేకుండా ఎన్నికల షెడ్యూల్ రూపొందించుకోవాలని కేబినెట్ అధికారులకు సూచించింది.

**2. 2027 జూలై 27 నుంచి ఆగస్టు 3 వరకు గోదావరి పుష్కరాలు**
గోదావరి పుష్కరాలు పుష్కరాలను దృష్టిలో

-మిగతా2లో

## ట్రంప్ ని నమ్మినందుకు నట్టేట ముంచేశాడు

### ఇరాన్ లో నిరసనకారుల ఆగ్రహం



ఇరాన్ పాలకులకు వ్యతిరేకంగా గళమెత్తిన వేల మంది ఇరాన్ ప్రజలు ప్రస్తుతం దిక్కుతోచని స్థితిలో కూరుకుపోయారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తమను మోసం చేశారంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇరాన్ లో ప్రభుత్వ మార్పు పై ఆస పెట్టుకున్న వారు ట్రంప్ తాజా ప్రకటనతో తాము నిస్సహాయులుగా మిగిలిపోయామని ఆక్రోశం వెళ్లగక్కుతున్నారు.

-మిగతా2లో

# ముఖ్యమంత్రివా..? ముఠా నాయకుడివా..?

## సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజం
- బీఆర్ఎస్ జెండా గద్దెలు కూల్చాలన్నారంటూ తీవ్ర ఆగ్రహం
- శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా సీఎం వ్యాఖ్యలున్నాయని ఆరోపణ
- సీఎం రేవంత్‌పై చర్యలు తీసుకోవాలని డీజీపీని డిమాండ్ చేసిన కేటీఆర్
- పాత బాస్ ఆదేశాలతోనే రేవంత్ పనిచేస్తున్నారని విమర్శ



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ జెండా గద్దెలను ధ్వంసం చేయాలంటూ సీఎం మాట్లాడడం ఏంటంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన ముఖ్యమంత్రి, హోంమంత్రి పదవుల్లో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం

-మిగతా2లో



## రూల్స్ బ్రేక్ చేసే.. కాలేజీలపై జరిమానాల మోత..


### రెండేండ్లలో 10 కోట్ల పెనాల్టీలు

- కొరడా ఝులిపిస్తున్న ఇంటర్ బోర్డు
- రెండేళ్లలో వెయ్యి కాలేజీల నుంచి రూ.10 కోట్ల పెనాల్టీలు
- అఫిలియేషన్ల ప్రక్రియలోనూ స్పీడు పెంచిన బోర్డు

నిబంధనలు తుంగలో తొక్కి, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కాలేజీలపై ఇంటర్ బోర్డు భారీగా ఫైన్లు వేస్తున్నది. గతంలో ఎప్పుడూ లేని విధంగా రెండేండ్ల నుంచి పెనాల్టీల మోత మోగించింది. దీంతో ఇంటర్ బోర్డు ఖజానాకు గత రెండేండ్లలోనే రూ.10 కోట్లకు పైగా ఆదాయం సమకూరింది. గత రెండేండ్లలో ఇంటర్ బోర్డు పెనాల్టీల వసూళ్లు రికార్డు స్థాయికి చేరాయి. 2023-24లో కేవలం రూ.57 లక్షలు ఉన్న పెనాల్టీలు.. ఆ తర్వాత భారీగా పెరిగాయి. 2024-25లో నిబంధనలు ఉల్లంఘించిన 485 కాలేజీల నుంచి రూ.4.80 కోట్లు వసూలు చేయగా.. ఈ ఏడాది (2025-26) ఇప్పటివరకు 502 కాలేజీలకు ఫైన్లు వేసి ఏకంగా రూ.5.44 కోట్లు వసూలు చేశారు. దీంతో రెండేండ్లలోనే రూ.10.24 కోట్లు బోర్డు ఖాతాలో జమ అయ్యాయి. ముఖ్యంగా అఫిలియేషన్లు ఆలస్యంగా తీసుకోవడం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, బిల్డింగ్ రూల్స్ పాటించని

-మిగతా2లో


## ట్రంప్ బ్లాక్ మెయిలింగ్ కు ఐరోపా దిమ్మదిరిగే షాక్..!






అమెరికా: గ్రీన్ ల్యాండ్ ఆక్రమణ విషయంలో తనకు మద్దతివ్వని యూరప్ దేశాల పై సుంకాలతో బెదిరింపులకు దిగుదామని అనుకున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఓవైపు యూరప్ దేశాలతో వ్యాపారం కోసం ఒప్పందాలు చేసుకుంటూ..

-మిగతా2లో



## నోబెల్ ప్రైజ్ పై ట్రంప్-మచాడో డ్రామా పై.! తేల్చేసిన కమిటీ..!

ప్రపంచ వ్యాప్తంగా మానవ జాతికి గొప్ప ప్రయోజనం అందించేందుకు పనిచేసే వారికి ఏటా వివిధ రంగాల్లో ప్రదానం చేసే నోబెల్ అవార్డులకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. నోబెల్ అవార్డు అందుకున్న వారికీ అంతే గుర్తింపూ ఉంటుంది. అలాంటి నోబెల్ బహుమతిని అపహాస్యం చేసేలా తాజాగా వెనెజులా ప్రతిపక్ష నాయకురాలు మచాడో తనకు ఇచ్చిన ప్రైజ్ ను తీసుకెళ్లి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మెప్పు కోసం ఆయనకు తిరిగి ప్రదానం చేయడం తీవ్ర వివాదాస్పద మైంది. ఈ నేపథ్యంలో నార్వేకు చెందిన నోబెల్

-మిగతా2లో

# కట్టు కథలకు భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదు



- మీడియా కథనాల నేపథ్యంలో కీలక నిర్ణయం తీసుకున్న మంత్రి భట్టి విక్రమార్క
- నైనీ బొగ్గు గని మైనింగ్ టెండర్‌ను రద్దు చేస్తున్నట్టు ప్రకటించిన భట్టి
- కొత్తగా టెండర్లు పిలవాలని సింగరేణి యాజమాన్యానికి ఆదేశం
- తనపై వచ్చిన ఆరోపణలు కట్టుకథలని తీవ్రంగా ఖండన
- దివంగత నేత వైఎస్‌తో ఉన్న స్నేహం వల్లే కొందరు టార్గెట్ చేస్తున్నారని వ్యాఖ్య
- టెండర్ నిబంధనలు సింగరేణి నిర్ణయిస్తుందని, మంత్రి కాదని స్పష్టీకరణ

-మిగతా2లో

# బ్రిటీషర్ల కంటే ఎక్కువ ప్రమాదం భాజపాతోనే..

- మొదటి పేజి తరువాయి

సూచించారు. కాంగ్రెస్ అయినా, కమ్యూనిస్ట్ అయినా, ఇంకెవరైనా సరే అప్రమత్తంగా ఉండాల్సిన అవసరమొచ్చిందన్నారు. అంతా కలిసి మోదీని గద్దె దింపుదామని.. రాహుల్‌గాంధీని ప్రధానిని చేద్దామన్నారు. సీపీఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా ఖమ్మంలో ఆదివారం జరిగిన బహిరంగసభకు సీఎం హాజరయ్యారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ ప్రధాన కార్యదర్శి రాజా, ముఖ్యనేతలు అమర్?జిత్?కౌర్, కె.నారాయణ తదితరులు పాల్గొన్నారు. సీఎం మాట్లాడుతూ.. "దేశంలో మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా ఎర్రజెండా కొట్లాడుతుందని ఖమ్మం గడ్డపై నుంచి నినదించినందుకు కమ్యూనిస్టులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. పేదలు, ఆదివాసీ, గిరిజనుల కోసం నిరంతరం కొట్లాడతామని నినదిస్తున్న కమ్యూనిస్టులను స్ఫూర్తిగా తీసుకొని మొన్నటి ఎన్నికల్లో ప్రభుత్వాన్ని పడగొట్టాం. నేడు ఈ వేదికపై నుంచి ఈ రాష్ట్రాన్నే కాదు.. దేశాన్ని పట్టిపీడిస్తున్న శక్తులను ఓడించడానికి మనం ప్రతిజ్ఞ చేయాల్సిన అవసరముంది.

**ఎర్రజెండా నినదిస్తే కాంగ్రెస్? చట్టం చేసింది..**

నాడు బ్రిటిష్?వారికి వ్యతిరేకంగా నేషనల్? కాంగ్రెస్, కమ్యూనిస్టులు.. కలిసి కొట్లాడితేనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. దున్నేవాడిదే భూమి అని ఎర్రజెండా నినదిస్తే.. దాన్ని చట్టం చేసిన చరిత్ర కాంగ్రెస్? పార్టీది. జమీందార్లు, జాగీర్దార్లు, భూస్వాముల దగ్గరున్న భూములను పేదలకు పంచింది ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు, బూర్గుల రామకృష్ణారావులే. రైతు కూలీలు వెట్టిచాకిరీ చేస్తుంటే.. వాళ్ల హక్కుల కోసం పోరాడింది మీరు. అందుకే కనీస వేతనచట్టాన్ని కాంగ్రెస్? తీసుకొచ్చింది. రైతుకు గిట్టుబాటు ధర దక్కడం లేదంటూ రైతుకూలీ సంఘాలను కట్టి మీరు పోరాటాలు చేశారు. దళారులను అడ్డు తొలగించి రైతుకు మద్దతు ధర నిర్ణయించింది కాంగ్రెస్?. నాడు రజాకార్లకు, నిజాం నవాబులకు వ్యతిరేకంగా సాయుధ రైతాంగ పోరాటాన్ని నిర్మించి 4,000 మంది ఎర్రజెండా వీరులు నేలకొరిగితేనే హైదరాబాద్? రాష్ట్ర విముక్తికి పునాదులు పడ్డాయి.

**భాజపాతో బ్రిటిషర్ల అంతటి ప్రమాదం**

నాడు బ్రిటిషర్లతో ఎంత ప్రమాదం ఉండేదో.. నేడు భాజపాతో అంతే ప్రమాదముంది. భాజపా అంటే భారతీయ జనతా పార్టీ కాదు. అది బ్రిటిష్? జనతా పార్టీ. విభజించు.. పాలించు.. పేదవాళ్లను అణగదొక్కు అనే బ్రిటిషర్ల ఆలోచనతోనే మనల్ని అణచివేస్తోంది. నాడు నిరుపేదల కోసం కాంగ్రెస్, కమ్యూనిస్టులు కలిసి జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తెచ్చారు. నేడు అదానీ, అంబానీలకు కూలీలు దొరకడంలేదు. అందుకే మోదీ ప్రభుత్వం 'ఉపాధి హామీ'ని నిర్వీర్యం చేసి రద్దు చేసింది. రైతుకూలీల హక్కులు కాపాడటంతో పాటు కార్పొరేట్ల దోపిడీ ఆగడమే కమ్యూనిస్టులు కోరుకునే నిజమైన స్వేచ్ఛ. అందుకే మీ పోరాటాలకు కాంగ్రెస్ అండగా నిలబడింది. ఖమ్మంలోని ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సభకు హాజరైన కార్యకర్తలు, అభిమానులు

**పేదల ఓటుహక్కు తొలగించేందుకే ఎస్ఐఆర్**

రాజ్యాంగాన్ని సమూలంగా మార్చేందుకే మొన్నటి ఎన్నికల్లో భాజపా 400 సీట్లు అడిగింది. వారికి అన్ని సీట్లిస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారని.. రిజర్వేషన్లు రద్దు చేస్తారని రాహుల్?గాంధీ ప్రతి గ్రామానికి వెళ్లి చెప్పారు. అందుకే భాజపా 240 సీట్ల దగ్గరే ఆగింది. కానీ నేడు మళ్లీ రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నంలో భాగంగానే ఎస్?ఐఆర్?ను తీసుకొచ్చింది. రాజ్యాంగాన్ని రాసిన సమయంలోనే గోల్వార్కర్? సిద్ధాంతం నమ్మినవారు పేదలకు ఓటుహక్కు ఉండొద్దన్నారు. కానీ గాంధీ, అంబేడ్కర్?లు వారికి ఓటుహక్కు కల్పించారు. నేడు వారిని భాజపా ఆధారాలు అడుగుతోంది. ఇక్కడే పుట్టి పెరిగిన ఆ జాతులు ఎక్కడినుంచి తీసుకొస్తాయి? ఇదే జరిగితే పేదల ఓటుహక్కు, రైతుకూలీల హక్కులు, రేషన్‌కార్డులు పోతాయి. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందవు.

**ఖమ్మంలో ఇద్దరు సర్పంచులనైనా గెలిపించలేరు**

నాటి సాయుధ రైతాంగ పోరాటానికి పుచ్చలపల్లి సుందరయ్య, చండ్ర రాజేశ్వరరావుతో పాటు ఈ ప్రాంతం నుంచి నల్లమల గిరిప్రసాద్, పువ్వాడ నాగేశ్వరరావులాంటి నేతలు ప్రాతినిధ్యం వహించారు. కమ్యూనిస్ట్?లు బలమైన ఉద్యమాన్ని ఈ గడ్డపై చేపట్టినందుకే భాజపాకు స్థానం లేదు. మోదీ, అమిత్?షాలు వచ్చినా ఖమ్మం జిల్లాలో ఇద్దరు సర్పంచులనైనా గెలిపించుకోలేరు. ఇప్పుడు ప్రమాదంలో ఉన్న పేదల హక్కులను కాపాడేందుకు కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరమొచ్చింది. అందుకే సీపీఐ ఆహ్వానం మేరకు ఈఉత్సవాల్లో పాల్గొన్నా. తెలంగాణలో కాంగ్రెస్? అధికారంలోకి రావడం వెనుక మీ శ్రమ ఉంది. రాబోయే వందేళ్లు పేదల కోసం మీరు కొట్లాడాలి" అని రేవంత్? పేర్కొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్..

- మొదటి పేజి తరువాయి

ఉంచుకుని గోదావరి పరివాహక ప్రాంతం అభివృద్ధి. బాసర నుంచి భద్రాచలం వరకు రాష్ట్రంలో గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న అన్ని ప్రధాన ఆలయాలు, పురాతన ఆలయాల అభివృద్ధి, ఎకో టూరిజం అభివృద్ధి చేసేందుకు త్వరలో కేబినెట్ సబ్ కమిటీ వేయాలని నిర్ణయం తీసుకుంది. బాసర నుంచి భద్రాచలం వరకు ఒక సర్క్యూట్ ను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని నిర్ణయం తీసుకుంది. దేవాదాయ, రెవెన్యూ, అటవీ, పర్యాటక, పురాతత్వ శాఖల సంయుక్తంగా డీటేయిల్ రిపోర్ట్ తయారు చేయాలని అధికారులకు కేబినెట్ ఆదేశించింది. మార్చి 31 నాటికి ఒక సమగ్ర ప్రణాళికను రూపొందించాలని సీఎం ఆదేశించారు.

**3. హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-× ప్రాజెక్ట్ పై సమీక్ష:**

హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-× ప్రాజెక్ట్ ను ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునేందుకు సంబంధించి ఇంతవరకు జరిగిన పురోగతిని కేబినెట్ సమీక్షించింది. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయం తీసుకుంది. మెట్రో ఫేజ్-××ూలోని నాలుగు కారిడార్లు, ఫేజ్-××దీలోని మూడు కారిడార్ల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పెండింగ్ లో ఉన్నాయి. ఈలోపు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. రూ.2,787 కోట్ల అంచనా వ్యయమయ్యే భూ సేకరణ ప్రతిపాదనలను మంత్రివర్గం ఆమోదించింది.

**4. నల్గొండ జిల్లా మహాత్మాగాంధీ యూనివర్సిటీకి కొత్త పోస్టులు మంజూరు:**

మహాత్మాగాంధీ యూనివర్సిటీ లా కాలేజీలో 24 కొత్త పోస్టులు, ఫార్మసీ కాలేజీలో 28 కొత్త పోస్టులు మంజూరుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ లో రిజిస్ట్రార్ పోస్టుకు ఆమోదం తెలిపింది.

**5. అబ్దుల్లాపూర్ మండలంలో ఎకో టౌన్ డెవలప్మెంట్:**

హైదరాబాద్ సమీపంలోని అబ్దుల్లాపూర్ మండలంలో ఎకో టౌన్ డెవలప్మెంట్ కు TGIIC కి 494 ఎకరాల భూమిని కేటాయించేందుకు కేబినెట్ అనుమతి ఇచ్చింది.

**6. బంజారాహిల్స్ - శిల్పా లేఅవుట్ వరకు 9 కి.మీ. కొత్త రోడ్డు నిర్మాణం:**

హైదరాబాద్ సిటీలో ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు బంజారా హిల్స్ లోని ICCC నుంచి శిల్పా లే అవుట్ రోడ్డు వరకు కొత్తగా 9 కి.మీ. కొత్త రోడ్డు నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది.

**7. ములుగు జిల్లాలో పొట్లాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్:**

ములుగు జిల్లాలో కొత్తగా పొట్లాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ను కేబినెట్ ఆమోదించింది. రామప్ప చెరువు నుంచి నీటిని లిఫ్ట్ చేసి ములుగు జిల్లాలోని 5 గ్రామాలు, 30 చెర్వులు కుంటలను నింపడంతో పాటు.. 7500 ఎకరాల ఆయకట్టు కు నీటిని అందించనుంది. రూ.143 కోట్ల అంచనా వ్యయంతో ఈ స్కీం చేపట్టనుంది.

# ట్రంప్ ని నమ్మినందుకు నట్టేట ముంచేశాడు

-మొదటిపేజీ తరువాయి

తమను అణచివేస్తున్న ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీకి వ్యతిరేకంగా ఇరానియన్లు కొంత కాలంగా దేశవ్యాప్తంగా నిరసనలు చేపడుతున్న విషయం తెలిసిందే. వీరందరికీ తాను మద్దతుగా ఉంటానని ట్రంప్ ఇటీవల ప్రకటించారు. వారి పై ఈగ వాలితే తాను రంగం లోకి దిగుతానని ఇరాన్ పాలకులను హెచ్చరించారు. దీంతో, ఉద్యమకారులు రెట్టించిన ఉత్సాహంతో తమ నిరసనలను కొనసాగించారు. త్వరలో సాయం అందుతుందన్న ట్రంప్ ప్రకటనతో ప్రాణాలకు తెగించి మరీ ప్రభుత్వ దళాలకు ఎదురు నిలిచారు, కొందరు ప్రాణాలు కూడా కోల్పోయారు. అయినా కూడా, ఏదోక రోజు అమెరికా సైన్యం రంగం లోకి దిగి ఖమేనీ నుంచి తమకు విముక్తి కలిగిస్తుందన్న ఆశతో ఉద్యమాన్ని కొనసాగించారు. మరో వైపు, ఇరాన్ ప్రభుత్వం మాత్రం నిరసనల పై ఉక్కుపాదం మోపింది. ఇంటర్నెట్ సేవలను నిలిపివేసింది. భారీ స్థాయిలో భద్రతా దళాలను మోహరించి నిరసనలను కర్కశంగా అణచివేసింది. ఈ క్రమంలో స్నైపర్లు, మెషీన్ గన్స్‌తో కూడా ప్రభుత్వ దళాలు దాడులు జరిపాయన్న వార్తలు కలకలం రేపాయి. నిరసనకారులు మాత్రం వెనక్కు తగ్గలేదు. ప్రాణాలకు తెగించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కదం తొక్కారు. ఇంతలో ట్రంప్ నుంచి ఊహించని ప్రకటన రావడంతో వారంతా హతాశులైపోయారు. నిరసనకారుల పై ప్రతీకారం తీర్చుకోబోమని తనకు ఇరాన్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని ట్రంప్ చెప్పు కొచ్చారు. ఇరాన్ ప్రజలు కోరుకుంటున్నట్టు అమెరికా సైన్యం రంగం లోకి దిగదని పరోక్ష సంకేతాన్ని ఇచ్చారు. ఈ ప్రకటన ఇరాన్ జనాలకు శరాఘాతంగా మారింది. అమెరికాను నమ్ముకుని ప్రాణాలకు తెగించి చివరకు దిక్కుతోచని స్థితిలో కూరుకుపోయామని నిరసనకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘర్షణల్లో 15 వేల మంది సమిధలయ్యారు. ఇందుకు ట్రంప్ ఏ బాధ్యుడు అని వీరు ఎలుగెత్తారు. తాము సిద్ధంగా ఉన్నామన్న ట్రంప్ ప్రకటన చూసి వేల మంది నిరసన బాటపట్టారు. అమెరికా ప్రభుత్వం ఇరాన్ పాలకులతో ఏదో ఒప్పందం చేసుకున్నాకే మమ్మల్ని ఇలా మోసం చేసింది. ట్రంప్ ప్రకటన మమ్మల్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. తమను పిచ్చోళ్లను చేసి, వాడుకుని వదిలేశారని అనేక మంది భావిస్తున్నారు. దారుణంగా మోసపోయామని ఆవేదన చెందుతున్నారు అని టెహ్రాన్ కు చెందిన ఓ వ్యాపారి పేర్కొన్నారు. కొందరు మాత్రం ట్రంప్ చర్యలను సమర్థించారు. ఇరాన్ ప్రభుత్వం పై పైచేయి సాధించేందుకే అమెరికా ఇలా వ్యూహాత్మకంగా వెనకడుగు వేసిందని అంటున్నారు. అయితే, ప్రస్తుతానికి మాత్రం నిరసనలకు అనుకోని బ్రేక్ పడిందని, మునుపటి ఊపు భవిష్యత్తులో మళ్లీ చూస్తామో లేదో తెలియదని నిర్వేదం వ్యక్తం చేశారు.

## ఎన్టీఆర్ 30 వ వర్ధంతి - ఘాట్ వద్ద ప్రముఖుల నివాళులు

-మొదటిపేజీ తరువాయి

నివాళులర్పించిన లోకేష్: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ 30 వ వర్ధంతి సందర్భంగా మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, ఎంపీ పురందేశ్వరి, నారా భువనేశ్వరి, నివాళులర్పించారు. హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ఘాట్ వద్దకు చేరుకుని ఆయన సమాధి పై పూలమాలలు ఉంచి అంజలి ఘటించారు. లోకేష్ తో పాటు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నేతలు, అభిమానులు అక్కడికి తరలివచ్చారు. ఎన్టీఆర్ ఘాట్ వద్దకు సినీనటుడు కల్యాణ్ రామ్ చేరుకుని నివాళులర్పించారు. మాజీ మంత్రులు మోత్కుపల్లి నర్సింహులు, బాబుమోహన్ ఎన్టీఆర్ తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కుటుంబ సభ్యులతో పాటు అభిమానులు భారీ ఎత్తున ఘాట్ వద్దకు చేరుకొని పుష్పాంజలి ఘటింటి నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘాట్ ను పూలతో తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ సినీ, రాజకీయ జీవిత విశేషాలతో చిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ సూర్య చంద్రులు ఉన్నన్నాళ్లూ ఎన్టీఆర్ బతికే ఉంటారు అని ఎన్టీఆర్ సినీ, రాజకీయ ప్రస్థానాన్ని గుర్తు చేసుకున్నారు. మహానుభావులు కావాలంటే ఎంతో శ్రమ, దీక్ష అవసరమని అవి ఎన్టీఆర్ లో ఉండేవన్నారు. సినిమాల్లో ఎవరూ చేయని పాత్రలు ఎన్టీఆర్ చేశారని, ప్రతిపాత్ర లోనూ పరకాయ ప్రవేశంతో నటనలో ఎన్నో ప్రయోగాలు చేశారని తెలిపారు. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించి సంచలనం సృష్టించారు. కొంత మందికే పరిమితమైన రాజకీయ రంగాన్ని గ్రామస్థాయిలో అందరికీ చేర్చారు. బడుగు, బలహీనవర్గాలకు చేయూత అందించారు. నేను తెలుగువాడినని ప్రతి ఒక్కరూ గర్వించేలా చేశారు. పేదల ఆకలి బాధ తెలిసిన నాయకుడు ఆయన. అప్పట్లో ఎన్టీఆర్ తీసుకొచ్చిన పథకాలు, ఇప్పుడు దేశవ్యాప్తంగా అమలవుతున్నాయి. ప్రజల వద్దకు పాలనను చేరువ చేశారు. తెలుగు గంగ, గాలేరు, నగరిలాంటి ప్రాజెక్టులు తీసుకొచ్చారు. ఆయన స్ఫూర్తిని టీడీపీ కొనసాగిస్తోంది అని నందమూరి బాలకృష్ణ అన్నారు. తెలుగుజాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటారు. నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ తెలుగువారి గుండె చప్పుడు, కళామతల్లి ముద్దు బిడ్డ ఎన్టీఆర్ అని కొనియాడారు. సినీ, రాజకీయ రంగాల్లో ఆయన ఎన్నో సేవలు అందించారన్నారు. తెలుగుజాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటారని చెప్పారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు ఆ మహనీయుడికి ఘన నివాళులర్పించారు. పేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన మహనీయుడు, బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కల్పించిన సమతావాది, స్త్రీలకు సాధికారతనిచ్చిన సంస్కర్త ఎన్టీఆర్ అని అచ్చెన్నాయుడు కొనియాడారు. ఎన్టీఆర్ ఆశించిన సమసమాజాన్ని సాధించుకుందామని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కట్టు కథలకు భయపడి లొంగిపోయే వ్యక్తిని కాదు

- మొదటి పేజి తరువాయి

తనపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక నిర్ణయం తీసుకున్నారు. నైనీ కోల్ బ్లాక్ మైనింగ్ టెండర్‌ను రద్దు చేయాలని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (రాజజూ) యాజమాన్యాన్ని ఆదేశించినట్లు ఆదివారం ప్రకటించారు. ప్రభుత్వ రంగ సంస్థలకు కేంద్రం నిర్దేశించిన నిబంధనల ప్రకారమే కొత్తగా టెండర్లు పిలవాలని స్పష్టం చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడారు. నైనీ కోల్ బ్లాక్ టెండర్ ప్రక్రియలో తన పాత్ర ఉందంటూ ఒక తెలుగు టీవీ ఛానెల్, పత్రికలో వచ్చిన కథనాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ఇలాంటి కట్టుకథలు ప్రచురించారని ఆరోపించారు. ఇంకా ఎవరూ పాల్గొనని టెండర్ విషయంలో తమను ఎలా నిందిస్తారని కంపెనీ యాజమాన్యం తన దృష్టికి తెచ్చిందని వివరించారు. టెండర్ నిబంధనలను రూపొందించేది సింగరేణి యాజమాన్యమే తప్ప మంత్రి కాదన్న కనీస అవగాహన కూడా లేకుండా కథనాలు రాశారని విమర్శించారు. కాగా, ఒడిశాలోని నైనీ బొగ్గు గనిని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ దాదాపు దశాబ్దం క్రితం సింగరేణికి కేటాయించింది. గతేడాది ఏప్రిల్‌లో ఈ గనిలో బొగ్గు ఉత్పత్తిని భట్టి విక్రమార్క ప్రారంభించారు. సింగరేణి చరిత్రలో తెలంగాణ వెలుపల ఉత్పత్తి ప్రారంభించిన తొలి గని ఇదే కావడం గమనార్హం.

## నోబెల్ ప్రైజ్ పై ట్రంప్-మచాడో డ్రామా పై.! తేల్చేసిన కమిటీ..!

-మొదటిపేజీ తరువాయి

అవార్డుల ఫౌండేషన్ మరోసారి ఈ డ్రామా పై స్పందించింది. నోబెల్ ఫౌండేషన్ యొక్క ప్రధాన లక్ష్యాలలో ఒకటి నోబెల్ బహుమతుల గౌరవాన్ని, వాటి పరిపాలనను కాపాడటం అని తేల్చిచెప్పింది. ఫౌండేషన్ ఆల్ఫ్రెడ్ నోబెల్ సంకల్పాన్ని దాని నిబంధనలను సమర్థిస్తుందని వెల్లడించింది. మానవజాతికి గొప్ప ప్రయోజనాన్ని అందించిన వారికి ఈ బహుమతులు ప్రదానం చేయబడతాయని తెలిపింది. అలాగే ప్రతీ నోబెల్ బహుమతిని ప్రదానం చేసే హక్కు ఎవరికి ఉందో అది నిర్దేశిస్తుందని ఫౌండేషన్ ఓ ప్రకటనలో తెలిపింది. అందువల్ల ఒక బహుమతిని, ఊహకు కూడా మరెవరికీ బదిలీ చేయలేము లేదా పునఃప్రదానం కూడా చేయలేమని తేల్చి చెప్పేసింది. తద్వారా ట్రంప్-మచాడో ఎపిసోడ్ ను పరోక్షంగా తప్పుబట్టింది. ఇప్పటికే ట్రంప్ కు తన నోబెల్ శాంతి బహుమతిని ఇచ్చేసిన మచాడో పై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నార్వేతో పాటు ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలు, నగరాల్లో జనం ఈ చర్య పై మండిపడుతున్నారు. ఇంటర్నెట్ లోనూ నెటిజన్లు వీరిద్దరి పై దుమ్మెత్తిపోస్తున్నారు.

# ట్రంప్ బ్లాక్ మెయిలింగ్ కు ఐరోపా దిమ్మదిరిగే షాక్..!

-మొదటిపేజీ తరువాయి

మరో వైపు వారి పైనే సుంకాలు విధిస్తానని బెదిరింపులకు దిగడంతో ట్రంప్ కు ఆయా దేశాలు షాకిచ్చాయి. అమెరికాతో కుదుర్చుకుంటున్న ట్రాన్స్ అట్లాంటిక్ వాణిజ్య ఒప్పందానికి బ్రేక్ వేశాయి. గ్రీన్ ల్యాండ్ ఆక్రమణకు వేగంగా పావులు కదుపుతున్న ట్రంప్ వెనెజులా అధ్యక్షుడు మదురో పై దాడి చేసి ఎత్తుకొచ్చిన ఘటనను వారికి గుర్తు చేస్తున్నారు. అయితే యూరప్ దేశాలు మాత్రం ఈ బెదిరింపులకు లొంగేందుకు సిద్ధంగా లేవు. దీంతో గ్రీన్ ల్యాండ్ పై ట్రంప్ బెదిరింపులకు నిరసనగా యూరోపియన్ పార్లమెంట్ ఇవాళ అమెరికాతో గత జూలైలో సంతకం చేసిన వాణిజ్య ఒప్పందం అమలుకు బ్రేక్ వేసింది. ట్రంప్, యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ మధ్య గత జూలైలో వాణిజ్య ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం ఈయూ వస్తువుల పై అమెరికా సుంకాలను 15 శాతానికి పరిమితం చేయాలని నిర్ణయించారు. బ్లాక్ అమెరికన్ ఎగుమతుల పై సుంకాలను కూడా తగ్గించారు. అయితే ఇప్పుడు గ్రీన్ ల్యాండ్ కబ్జా కోసం ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలు ఈ ఒప్పందం భవిష్యత్తును అగమ్యగోచరంగా మార్చేశాయి. ఈ వారం ఆర్కిటిక్ ద్వీప మైన గ్రీన్ ల్యాండ్ లో మోహరింపు కోసం దళాలను పంపిన యూరోపియన్ దేశాల పై ట్రంప్ అదనంగా 10 శాతం సుంకాన్ని ప్రకటించారు. జూన్ 1 నుండి ఇది 25 శాతానికి పెరుగుతుందని, గ్రీన్‌ల్యాండ్ యొక్క పూర్తి కొనుగోలు కోసం ఒక ఒప్పందం కుదిరే వరకు అమలులో ఉంటుందని తెలిపారు. ఉత్తర అట్లాంటిక్‌లో పెరుగుతున్న రష్యన్, చైనా కార్యకలాపాల పై ట్రంప్ హెచ్చరికల నేపథ్యం లోనే ఈ మోహరింపు జరిగిందని, అమెరికాను రెచ్చగొట్టే ప్రయత్నం కాదని యూరోపియన్ నాయకులు క్లారిటీ ఇచ్చారు. అయితే ఈ సుంకాలు కొనసాగితే ఈయూ ఉమ్మడి ప్రతిస్పందన కూడా గట్టిగానే ఉంటుందని నేతలు తాజాగా కౌంటర్ ఇచ్చారు.

## ముఖ్యమంత్రివా..? ముఠా నాయకుడివా..?

- మొదటి పేజి తరువాయి

సిగ్గుచేటని మండిపడ్డారు. "ముఖ్యమంత్రివా లేక ముఠా నాయకుడివా?" అని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధమైన బాధ్యతలను మరిచి, అసాంఘిక చర్యలను ప్రోత్సహించేలా మాట్లాడటం ద్వారా సీఎం తన స్థాయిని దిగజార్చుకున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రజల గుండెల్లో గులాబీ జెండాకు ఉన్న స్థానాన్ని చూసి ముఖ్యమంత్రికి మైండ్ బ్లాక్ అయినట్లుందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రెండేళ్లలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ అయిందని, తీవ్ర ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుందని ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే సీఎంకు మతిభ్రమించిందని, ఆయన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని అన్నారు. సోషల్ మీడియాలో చిన్న పోస్టు పెడితేనే కేసులు పెట్టి అరెస్టులు చేసే పోలీసు శాఖ, ఇప్పుడు నేరుగా హింసను ప్రేరేపించేలా మాట్లాడిన ముఖ్యమంత్రిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలపై రాష్ట్ర డీజీపీ తక్షణమే స్పందించి, సీఎంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఉంటూ రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీ పాట పాడటం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని కేటీఆర్ ఆరోపించారు. గత రెండేళ్లుగా తన పాత బాస్ ఆదేశాల మేరకే తెలంగాణ జలహక్కులను కాలరాశారని, నేటి వ్యాఖ్యలతో ఆయన నిజస్వరూపం బట్టబయలైందని అన్నారు. కాంగ్రెస్ మునిగిపోయే నావ అని అర్థం కావడంతోనే, దాని నుంచి బయటకు దూకేందుకు రేవంత్ రంగం సిద్ధం చేసుకుంటున్నారని విమర్శించారు. ఒకవైపు బీజేపీతో చీకటి ఒప్పందాలు, మరోవైపు టీడీపీని రాష్ట్రంపై రుద్దే ప్రయత్నాలను తెలంగాణ సమాజం తిప్పికొడుతుందని హెచ్చరించారు. నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో తెలంగాణకు ద్రోహం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని కేటీఆర్ స్పష్టం చేశారు.

## రూల్స్ బ్రేక్ చేసే.. కాలేజీలపై జరిమానాల మోత..

- మొదటి పేజి తరువాయి

376 కాలేజీలకు ఈ ఏడాదే రూ. 3.79 కోట్ల ఫైన్లు వేశారు. గుర్తింపు రాకుండానే నిబంధనలకు విరుద్ధంగా ముందుస్తు అడ్మిషన్లు తీసుకున్న కాలేజీలపై, అడ్మిషన్ నోటిఫికేషన్ రాకముందే పేపర్లలో, బయట అడ్మిషన్లు ప్రారంభం అని ప్రచారం చేసిన కాలేజీలు, ఆలస్యంగా అఫిలియేషన్లు తీసుకున్న కాలేజీలపై, రిజిస్ట్రేషన్లు/ ఎన్ఆర్ రిజిస్ట్రేషన్లు లేటుగా చేసిన కాలేజీలకు ఫైన్లు భారీగానే ఫైన్లు వేశారు.

జరిమానాల విషయంలో కఠినంగా ఉన్న బోర్డు.. అనుమతుల విషయంలోనూ వేగంగా పనిచేస్తున్నది. గతంలో వలె ఆఫీసుల చుట్టూ తిరిగే పరిస్థితికి చెక్ పెట్టి, అఫిలియేషన్ల ప్రక్రియను ఆన్‌లైన్‌లో సకాలంలోనే పూర్తి చేస్తోంది. గతేడాది 2024-25 పర్మిషన్లు ఇవ్వడానికి 112 రోజులు (జనవరి దాకా) టైం తీసుకున్నారు. కానీ ఈసారి 202526లో ఆన్‌లైన్ విధానం, ఆఫీసర్ల పర్యవేక్షణతో కేవలం 30 నుంచి 40 రోజుల్లోనే ప్రక్రియను కొలిక్కి తెచ్చారు. ఈ విద్యా సంవత్సరం రికార్డు స్థాయిలో 3,351 కాలేజీలకు అఫిలియేషన్లు మంజూరు చేశారు. గతేడాదితో పోలిస్తే ఇది త్వరగా పూర్తయింది. ఈ-ఆఫీస్ విధానంతోనే ఇది సాధ్యమైందని ఆఫీసర్లు చెప్తున్నారు.

**తనిఖీలతో వెలుగులోకి లోపాలు**

నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న కాలేజీలపై బోర్డు చర్యలు తీసుకుంటున్నది. ముఖ్యంగా ఒకే కాంప్లెక్స్ లో కింద షాపులు, పైన కాలేజీలు నడిపే 'మిక్స్డ్ ఆక్యుపెన్సీ' కల్చర్ పై సీరియస్ గా వ్యవహరిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఇలాంటివి 176 కాలేజీలు ఉన్నట్లు గుర్తించారు. గతేడాది సర్కారు 'లాస్ట్ ఛాన్స్' కింద వదిలేసింది. ఫైర్ డిపార్ట్మెంట్ నుంచి 'ఎన్ఓసీ' తేవాలని అల్టిమేటం జారీ చేసింది. మరోవైపు టాస్క్ ఫోర్స్ టీమ్స్ రాష్ట్రవ్యాప్తంగా కాలేజీల్లో సడెన్ విజిట్స్ చేశాయి. విద్యాసంవత్సరం ప్రారంభంలో జూన్, ఆగస్టు నెలల్లో చేసిన తనిఖీల్లో చాలా కాలేజీల్లో లోపాలు బయటపడ్డాయి. మొత్తం 150 కాలేజీలను తనిఖీ చేస్తే.. అందులో 113 కాలేజీల్లో ఏదో ఒక లోపం ఉన్నట్లు తేలింది. వీరందరికీ నోటీసులు జారీ చేశారు. హైదరాబాద్ సిటీలోని ఓ కార్పొరేట్ కాలేజీని నిబంధనలకు విరుద్ధంగా పర్మిషన్ తీసుకున్న చోటు నుంచి.. వేరే ప్రాంతానికి మార్చారు. దీన్ని గుర్తించిన ఇంటర్ బోర్డు అధికారులు రూ.5 లక్షల ఫైన్ వేశారు. మేడ్చల్ జిల్లాలో గుర్తింపు ఉన్న ఓ ప్రైవేటు కాలేజీలో స్టూడెంట్ల అడ్మిషన్లు తీసుకొని..ఓ అకాడమీలో క్లాసులు చెప్పిస్తున్నారు. దీనిపై స్పందించిన ఇంటర్ బోర్డు ఆ కాలేజీకి భారీగానే ఫైన్ వేసింది.

**రూల్స్ అమలు చేయాల్సిందే:**

కృష్ణ ఆదిత్య, ఇంటర్ బోర్డు సెక్రటరీ ప్రైవేటు కాలేజీలకు ప్రభుత్వం నుంచి గుర్తింపు రావాలంటే తప్పకుండా ఇంటర్ బోర్డు నిబంధనలు అమలు చేయాల్సిందే. నిబంధనలు అమలు చేసేలా కాలేజీలకు పలు మార్లు సూచనలు చేశాం. రూల్స్ బ్రేక్ చేసిన కాలేజీలకు బోర్డు నిబంధనల ప్రకారం ఫైన్లు వేస్తున్నాం. ఫైన్ చెల్లించని కాలేజీలను బ్లాక్ లో పెడ్తున్నాం. అనుమతి లేకుండా క్లాసులు నడిపించే కాలేజీలు, అడ్మిషన్లు తీసుకునే కాలేజీలపై కఠినంగా వ్యవహరిస్తాం.

## తపస రాష్ట్ర కార్య నిర్వాహక సభ్యునిగా చల్లా లక్ష్మణ్



జనవరి 18 (సి కే న్యూస్) చేగుంట / తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహ సమావేశం ఆదివారం నాడు కేశవ మెమోరియల్ పాఠశాల నారాయణగూడ లో జరిగింది. ఈ సమావేశంలో తపస్ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యునిగా చల్లా లక్ష్మణ్ నియామకం అయినట్లుగా తపస్ రాష్ట్ర అధ్యక్షుడు వోడ్నాల రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా తపస్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, జాల సిద్దు , మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేశం , తంగేళ్లపల్లి కృష్ణమూర్తి మరియు చేగుంట మండల శాఖ అభినందనలు తెలియజేశారు.

## భద్రాచలంలో తారక రామారావు 30వ వర్ధంతి...



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 18, స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా భద్రాచలం 06 వార్డు పరిధిలోని కూనవరం రోడ్డు ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు ఘనమైన నివాళులు అర్పించారు. భద్రాచల పట్టణ అధ్యక్షుడు తాళ్లూరు చిట్టిబాబు అధ్యక్షున మరియు తెలుగుదేశం పార్టీ నాయకురాలు 06 వార్డు సభ్యురాలు అభినేని వినీల ఆధ్వర్యంలో జరిగినది.

ఈ కార్యక్రమంలో భద్రాచలం సర్పంచ్ పూనం కృష్ణ, ఉప సర్పంచ్ రత్నం కవిత, వార్డు సభ్యులు నర్రవాణి, కావూరి గోపి పెద్దినేని లక్ష్మి పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కొడాల శ్రీ నివాస్, కంభంపాటి సురేష్, కోనేరు రాము, అభినేని శ్రీనివాసరావు కోనేరు దుర్గ, పోటు వెంకటేశ్వర్లు, చల్లగుల్ల నాగేశ్వరావు, రేపాక రాంబాబు, నూతలపట్టి దాసయ్య, కొడాలి చంటి, గున్నం రమేష, కొండవీటి అశోక్, కొర్లపాటి రాము, బోడెపుడి కృష్ణమూర్తి, పోటు రంగారావు, కే రాజేంద్రప్రసాద్, వెంగమాంబ సుబ్బారావు, అక్కుల శ్రీను, గంగినేని కిరణ్ కిరీటి మోత్కూరి వీరయ్య, బొడ్డపాటి రామారావు, చావ లక్ష్మీనారాయణ, పల్లెంటి దేశప్ప, కొండవీటి చిరంజీవి, పోటునరేష్, దారపు నేని కృష్ణ, రాజమండ్రి అచ్యుతరావుచిని గిరి, చిట్టిబాబు, దొడ్డపనేని భాస్కర్, మద్దిపాటి రాము, జనసేన నాయకులు రాంప్రసాద్, బండి బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నం రమాకాంత్ నర్రా రాము , పెద్దినేని శ్రీనివాస్ దారపునేని రాంబాబు దుద్దుకూరి సాయిబాబా ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని అన్నగారికి ఘనమైన నివాళులు అర్పించారు

## గిరిజన దర్బార్ కు ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరు కావాలి.

- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్...



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 18,భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖిత పూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు సోమవారం ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరం లో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.

## వైద్య చికిత్సకు రూ.పదివేల ఆర్థిక సహాయం అందజేత...



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్), జనవరి 18,క్యాన్సర్ తో బాధపడుతున్న భద్రాచలం కు చెందిన శేషు కుమార్ వైద్య చికిత్స కోసం వసుధ ఫౌండేషన్ ఆర్థిక చేయిత అందించింది. క్యాన్సర్ తో బాధపడుతున్న శేషు కుమార్ కు ఆర్థిక చేయూత అందించాలని వారి కుటుంబ సభ్యులు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజును కోరారు. ఈ క్రమంలో సానుకూలంగా స్పందించిన ఆయన వసుధ ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ శ్రీనివాసరాజును ఆర్థిక సాయం అందించాలని సూచించారు. ఈ నేపద్యం లో భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఇంజనీరింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి రవీంద్రనాథ్ చేతుల మీదుగా రూ పదివేల చెక్కును అందజేశారు.

## స్వర్గీయ నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



సికే న్యూస్ ప్రతినిధి:ఖమ్మం నగర బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో, తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత, స్వర్గీయ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) 30వ వర్ధంతి సందర్భంగా ఈ రోజు ఖమ్మం నగరంలోని లకారం ట్యాంక్ బండ్ వద్ద ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం బైపాస్ ఎన్టీఆర్ సర్కిల్ నందు ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి కూడా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మీడియాతో మాట్లాడుతూ, ఎన్టీఆర్ గారు రాజకీయాల్లో ప్రవేశించి పేదల గుండెల్లో స్థానం సంపాదించుకున్న మహానేత అని, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని దేశ రాజకీయాల్లో నిలబెట్టిన చరిత్రాత్మక నాయకుడని కొనియాడారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఎన్టీఆర్ పాత్ర చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర బీఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, మాజీ ఎమ్మెల్యే చంద్రావతి ,ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, వల్లభనేని రామారావు,మాజీ సుడా చెర్మన్ బచ్చు విజయ్, కార్పొరేటర్ జ్యోతి రెడ్డి, నాయకులు తోట రామారావు, మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, బిక్కసాని జాస్వంత్, జబీశెట్టి శ్రీనివాస్, మందడపు రామకృష్ణ, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పి ఏ కిరణ్ ,భారతి రాణి ,షకిన, బిఆర్టియు నాయకులు పాష, ఉస్మాన్, బండారు శ్రీను, మొరంపుడి సాయి, తాత ప్రసాద్, దుద్దుకూరి వెంకటేశ్వరావు, కందాల వీరేందర్, చల్లగుండ్ల రఘు ,తలారి శేఖర్, మాదిరాజు శ్రీనివాస్ ,మోటే కుమార్, చెన్నబోయిన ఉదయ్, తోడేటి లింగ రాజు, పోటు శరత్ ,నల్లమోతు కోటయ్య ,పోలెపొంగు వెంకట్ ,పిట్టల తిరుమల్, కోడి వీరబాబు, ఇంటి మాధవి, కోటి, మదార్, బిఎస్ ఎన్ రెడ్డి, నాగేందర్ బాబు, ఉపేంద్ర చారి, మెడబోయిన ఉపేందర్, నరమళ్ళ వెంకన్న,యడ్లపల్లి నవీన్ ,చిన్ని ,బోనగిరి కోటేశ్వరావు ,మాచర్ల యలాద్రి ,అప్పారావు ,బోగ గిరి ,రమేష్, ఇసుబు, ప్రవీణ్, వీరబాబు, దేవరకొండ నాగేశ్వరావు, కుమ్మరి వెంకటేశ్వర్లు తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ గారు ప్రజల కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు.

## చేపలు, చికెన్, మాంసం దుకాణాలపై విస్తృత తనిఖీలు.



- 12 కేసులు నమోదు.
- తూనికలు కొలతలు శాఖ అధికారి మనోహర్

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), జనవరి 18,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో వినియోగదారుల హక్కుల పరిరక్షణలో భాగంగా, ఆదివారం తూనికలు కొలతలు శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెం సంత ప్రాంతం, కొత్తగూడెం పట్టణం అన్నపూరెడ్డిపల్లి మండలం లోని చేపలు, చికెన్, మాంసం విక్రయ దుకాణాల పై విస్తృత స్థాయి తనిఖీలు నిర్వహించడమైందని తూనికలు కొలతలు శాఖ అధికారి కే. మనోహర్ తెలిపారు.

ఈ తనిఖీలలో తూనికలు కొలతల చట్టం, సంబంధిత నిబంధనలను ఉల్లంఘిస్తూ ధృవీకరణ లేని తూకపు యంత్రాలు వినియోగించడం, సరైన ముద్రలు లేకుండా తూకాలు నిర్వహించడం, కొలతల్లో తేడాలు చూపించడం వంటి అక్రమాలు గుర్తించబడినట్లు తెలిపారు. ఈ ఉల్లంఘనలపై మొత్తం 12 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. తూనికలు కొలతల చట్టాన్ని ఉల్లంఘించిన వ్యాపారులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన స్పష్టం చేశారు. వినియోగదారులను మోసగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు.

అన్ని వ్యాపారులు తప్పనిసరిగా ప్రభుత్వ ధృవీకరణ పొందిన తూకపు యంత్రాలనే వినియోగించాలని, నిర్ణీత కాలవ్యవధిలో పునఃధృవీకరణ చేయించుకోవాలని సూచించారు. వినియోగదారులు కూడా తూకాల్లో అక్రమాలు గమనించినట్లయితే జిల్లా తూనికలు కొలతలు శాఖ కార్యాలయానికి ఫిర్యాదు చేయాలని కోరారు. భవిష్యత్తులో కూడా జిల్లాలోని సంతలు, పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని తూనికలు కొలతలు శాఖ అధికారి మనోహర్ తెలిపారు.

## ఐద్వా ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయండి.....

- జనవరి 25న భాగ్యనగరానికి తరలిరండి..
- ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం.జ్యోతి....




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 18, తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో జనవరి 25 నుండి 28 వరకు జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆల్ ఇండియా మహా సభలు జరుగుతున్నాయని, ఈ మహాసభల సందర్భంగా 25వ తేదీన హైదరాబాదులో గొప్ప బహిరంగ సభ జరగనున్నదని, ఈ బహిరంగ సభకు మహిళలు వేలాదిగా తరలి రావాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం జ్యోతి పిలుపునిచ్చారు. ఐద్వా భద్రాచలం పట్టణ కమిటీ సమావేశం నాదెళ్ల లీలావతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె ప్రసంగించారు. సమాజంలో సగభాగమునకు పైగా ఉన్న స్త్రీలు తీవ్ర అణచి వేతకు గురవుతున్నారని,లైంగిక వేధింపులు, అత్యాచారాలకు గురవుతున్నారని అన్నారు. మహిళల హక్కుల కోసం, చట్టాల రక్షణ కోసం ఐద్వా దేశవ్యాప్తంగా ఆందోళన పోరాటాలు నిర్వహిస్తోందని గుర్తు చేశారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని చూస్తోందని, సనాతన ధర్మం పేరుతో మహిళలను పాతకాలం పరిస్థితిలకు నెట్టి వేయడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు. నేటి పరిస్థితులలో స్వేచ్ఛ,సమానత్వం, స్త్రీ విముక్తి, ప్రజాస్వామ్యం, నినాదాలతో ఐద్వా ముందుకు పోతుందని అన్నారు. మహిళా హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ఐద్వా అఖిలభారత మహాసభలు హైదరాబాదు నగరంలో జరుగుతున్న నేపథ్యంలో ఈ నెల 25న జరిగే బహిరంగ సభకు మహిళలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు డి సీతాలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు జీవనజ్యోతి, వై పూర్ణిమ దేవి, పట్టణ కమిటీ సభ్యులు ఉస్తెల జ్యోతి, జి నాగలక్ష్మి కే రమణ చెన్నూరి వెంకటరమణ సుశీల ఎస్ కే చోటిమా కనక శ్రీ డి నాగలక్ష్మి సరోజినీ సిహెచ్ ధనలక్ష్మి ఎస్ రమా తదితరులు పాల్గొన్నారు...

## పెద్దమ్మతల్లిని అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు...





సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, (సాయి కౌశిక్),జనవరి 18,శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించినారు. సందర్భంగా దేవాలయ ఆవరణలోని శ్రీ అన్నపూర్ణా సమేత కాశీ విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారికి అభిషేకములు నిర్వహించారు. అన్నప్రాశనలు, వాహన పూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని, స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశముల మేరకు ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ చెవుగాని పాపారావు గారు పర్యవేక్షించినారు.

పై కార్యక్రమములు దేవస్థానంలో నిర్వహించబడునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి మరియు పాలకమండలి వారు ఒక ప్రకటనలో తెలియచేశారు.

## ఉచిత మెగాషుగర్ (డయాబెటిస్) వ్యాధి చికిత్స శిబిరం.

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.ఈనెల 20.1 .2026 నాడు అనగా మంగళవారం మధిర నియోజకవర్గం దెందుకూరు గ్రామంలో గౌరవ శ్రీ ఉప్పలపాటి వెంకట కృష్ణంరాజు మెమోరియల్ ఉచిత షుగర్ వ్యాధి చికిత్స శిబిరం దెందుకూరు గ్రామం లోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ లో ఉచిత షుగర్ అనగా డయాబెటిక్ ఫుట్ యొక్క కార్యక్రమాన్ని చింతకాని మండల లో నీ ప్రజలు ఎవరైనా షుగర్ వ్యాధిగ్రస్తులు మరియు షుగర్ వ్యాధితో అరికాళ్ళకు పుండ్లు తో బాధపడే వారి కోసం షుగర్ వ్యాధికి సంబంధించిన అన్ని ఆరోగ్య పరీక్షలు ఉచితంగానే మరియు మందులు అదేవిధంగా ఉచిత రవాణా సౌకర్యం కల్పించి భోజన వసతి ఏర్పాటు చేయనైనది కావున మండలంలో ఎంతమంది షుగర్ వ్యాధితో బాధపడుతున్న వారైనా ఈ యొక్క శిబిరాన్ని వినియోగించుకొ కోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ వినియోగించుకోవాలని కోరినారు యొక్క కార్యక్రమానికి అన్ని రకాల గ్రామ పెద్దలు సహకరించవలసిందిగా చింతకాని వైద్యాధికారి తెలియజేసినారు

## చింతకాని మండలంలో ఎన్టీఆర్ 30వ వర్ధంతికి ఘన నివాళులు....



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాతర్లపాడు, నేరడా, లచ్చగూడెం, బొప్పారం, చిన్నమండవ, నాగినికొండ గ్రామాల్లో ఎన్టీఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నాయకులు ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు నున్న తాజావుద్దీన్, మండల ఉపాధ్యక్షులు నన్నకు రామారావు పాల్గొన్నారు. అలాగే సీనియర్ నాయకులు గంట సత్యనారాయణ, గురుజాల చిన్న మాధవ్, పఠాన్ సొందు, పగడపల్లి పానకాలు, యాద రామారావు, పరచగాని గోపి, రేఖం వెంకటేశ్వర్లు, నకులూరి నాగరాజు, ఎస్కె హసన్ సాహెబ్ ,తాళ్లూరి శేషయ్య తదితరులు ఈ గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, పేదల సంక్షేమం కోసం ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి తెలుగుదేశం కార్యకర్తపై ఉందని పేర్కొన్నారు.

## సిపిఐ జాతీయమహాసభకు రాఘవపురం గ్రామంయూత్ రెడ్ షర్టు వాలంటీర్లుగా 40 మంది పాల్గొనడం జరిగింది.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలం రాఘవపురం గ్రామం నుండి ఖమ్మంలో జరిగే సిపిఐ జాతీయ మహాసభకు రాఘవపురం సిపిఐ గ్రామ శాఖ యూత్ రెడ్ షర్ట్ వాలంటీర్లుగా 40 మంది గ్రామ శాఖ నాయకులు కార్యకర్తలు పార్టీ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు .

# రేవంత్.. అసహనం ఎందుకు?

- పాలన చేతకాకే విపక్షాలపై విషం
- సీపీఐ వేదికపై చిల్లర రాజకీయాలా?
- మీ ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయో చెప్పండి?
- కమ్యూనిస్టులవి 'కమర్షియల్' రాజకీయాలే
- ధ్వజమెత్తిన బీజేపీ నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి



సి కె న్యూస్ ప్రతినిధి:రాష్ట్రంలో పాలన గాడి తప్పడం, ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజా వ్యతిరేకత పెరుగుతుండటంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలో అసహనం పతాక స్థాయికి చేరిందని బీజేపీ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ, తమిళనాడు-కర్ణాటక రాష్ట్రాల సహ ఇన్ చార్జి డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం హైదరాబాద్?లో విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన సీఎం తీరుపై నిప్పులు చెరిగారు. సీపీఐ శతవార్షికోత్సవ వేదికను కూడా తన రాజకీయ ఆక్రోశాన్ని వెళ్లగక్కడానికి వాడుకోవడం రేవంత్ రెడ్డి దివాలాకోరుతనానికి నిదర్శనమని మండిపడ్డారు.

అడ్రస్ లేని గ్యారెంటీలు.. జనం ప్రశ్నల వర్షం

"అధికారంలోకి వచ్చేందుకు ఆనాడు ఆర్భాటంగా ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ఇప్పుడెక్కడ?" అని పొంగులేటి సూటిగా ప్రశ్నించారు. "రైతులకు భరోసా లేదు, యువతకు ఉపాధి లేదు, మహిళలకు రక్షణ లేదు. అన్ని వర్గాలను కాంగ్రెస్ నిలువునా మోసం చేసింది. ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక, ప్రజల నుంచి వస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక.. ముఖ్యమంత్రి బీజేపీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు" అని ఆయన దుయ్యబట్టారు.

సిద్ధాంతాలు లేవు.. అంతా 'వ్యాపారమే'

కమ్యూనిస్టు పార్టీలపై పొంగులేటి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఒకప్పుడు వర్గ పోరాటాలు, సిద్ధాంతాల గురించి మాట్లాడిన కమ్యూనిస్టులు.. నేడు కేవలం ఒకటి రెండు సీట్ల కోసం, ఉనికిని కాపాడుకోవడం కోసం దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. కమ్యూనిస్టు పార్టీలు నేడు 'పొలిటికల్ కమర్షియల్ అవుట్?ఫిట్లు' (రాజకీయ వ్యాపార సంస్థలు)గా మారిపోయాయని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాలగర్భంలో కలిసిపోతున్న పార్టీలతో జతకట్టి కాంగ్రెస్ నాటకాలాడుతోందని ఎద్దేవా చేశారు.

మోదీ పాలనను చూసి ఓర్వలేకనే..

సర్దార్ పటేల్ లాంటి మహనీయుడిని విస్మరించిన చరిత్ర కాంగ్రెస్?ది అని, ఆ పార్టీకి రాజ్యాంగం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని పొంగులేటి స్పష్టం చేశారు. ప్రధాని మోదీ నాయకత్వంలో డీబీటీ, పీఎం కిసాన్ వంటి పథకాలతో అవినీతి లేని పాలన అందుతోందని, ఇది చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నేతలు విమర్శలకు దిగుతున్నారని అన్నారు. ప్రజలు బీజేపీ వెంటే ఉన్నారని ఇటీవలి ఎన్నికల ఫలితాలే నిరూపించాయని, రేవంత్ ఇకనైనా చిల్లర విమర్శలు మాని పాలనపై దృష్టి పెట్టాలని హితవు పలికారు.

## బిక్షాటన వ్యక్తినీ గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో వ్యక్తి మృతి



జనవరి 18 (సీ కే న్యూస్) చేగుంట:చేగుంట గ్రామ శివారులో గల ఎన్ హెచ్ 44 బైపాస్ సమీపంలో రోడ్డు ప్రక్కన నిజామాబాద్ వైపు నుండి హైదరాబాదు వైపు వెళుతున్న గుర్తు తెలియని బిక్షాటన చేసే వ్యక్తిని ఏదో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే వ్యక్తి మరణించాడు అట్టి గుర్తుతెలియని వ్యక్తి వయస్సు సుమారు 40 నుంచి 50 సంవత్సరాలు కలదు ఇట్టి విషయములో చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు,

## పేదవారి గుండెల్లో చెరగని ముద్ర ఎన్టీఆర్...

పోటు రంగారావు



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 18,పేదవారి గుండెల్లో చెరగని ముద్ర ఎన్టీఆర్ అని టిఎన్టియుసి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పోటు రంగారావు కొనియాడారు.బూర్గంపహాడ్ మండలంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి సందర్భంగా బూర్గంపహాడ్ మండలంలోని సారపాకలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు..ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలలోనే అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా బీసీ బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించి భారత దేశంలోనే మొట్టమొదటిసారిగా ఆదర్శవంతమైన నిర్ణయాలతో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. అందులో భాగంగా పేదవారికి రెండు రూపాయలకే కిలో బియ్యం మహిళలకు ఆస్తి హక్కు ,పటేలు పట్వారి వ్యవస్థ రద్దు చేయడం వృద్ధులకు చీర దోతి పథకం ,పక్కా గృహ నిర్మాణం , రైతులకు ఉచిత విద్యుత్ ,విద్యా,వైద్య పరంగా పరిపాలన గ్రామాలలో ప్రతి పౌరుడికి చేరే విధంగా సంస్కరణలు చేపట్టి భారతదేశంలోనే ఆదర్శవంతమైన ప్రభుత్వాన్ని నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్న అన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . మధ్యాహ్నం 12 గంటలకు సారపాక సెంటర్లో అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తాళ్లూరి జగదీశ్వర్ రావు,ఐ టి సి పి ఎస్ పి డి టి ఎన్ టి యు సి అధ్యక్షుడు కనకమెడల హరిప్రసాద్ ,రాష్ట్ర టిఎన్టియుసి ప్రచార కార్యదర్శి గల్లా నాగ భూషయ్య, సారపాక మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కన్నె దారి రమేష్, కోయగూడెం పంచాయతీ సర్పంచ్ కొండమ్మ కొండలరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కంచేటి వెంకటేశ్వర రావు, కాకర్ల సత్యనారాయణ, సుబ్బారావు,టి ఎన్ టి యు సి కార్యవర్గ సభ్యులు కరి రాజేంద్ర ప్రసాద్ , జీవన్ రెడ్డి ,కుందేటి శ్రీనివాసరావు, సంజీవరావు, నాగూర్ వలి,రామ్ కిషోర్,పిడుగు కొండలరావు, బండారి సత్యనారాయణ, పోటు నరేష్ ,కార్యవర్గం సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి దివ్య క్షేత్రం గోదావరి నది తీరంలో గోదావరి మాత నది హారతి....



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 18,శ్రీ రామచంద్ర మూర్తి దివ్య సన్నిధానంలో ప్రవహిస్తున్న గోదావరి నది అపారమైన మహిమ కలిగినదని, ఈ నదిలో నిత్యం ఒక కోటి తీర్థాలు కలిసి ప్రవహిస్తాయని పురాణాలు తెలియజేస్తున్నాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు.

ఆదివారం రాత్రి భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దివ్య క్షేత్రం గోదావరి నది తీరంలో గోదావరి మాత నది హారతి ప్రాచుర్యాన్ని వేద పండితులు ఉచ్చరిస్తూ జరిపిన నదిహారతి కార్యక్రమంలో భక్తులతో పాటు ఆయన పాల్గొని కార్యక్రమాన్ని తిలకించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వేదకాలం నుంచే గోదావరి నదిని తల్లి సమానంగా భావిస్తూ, వేదాల్లో నదికి సంబంధించిన అనేక సూక్తులు, ప్రార్థనలు ఉన్నాయని ఆయన అన్నారు. 'సూక్తి' అంటే మంచి మాటలు, కష్టాలు కలగనీయ కుండా కాపాడమని తల్లిని ప్రార్థించే భావం అందులో ప్రతిఫలిస్తుందని,రామాయణ కాలంలో అరణ్యవాసాని కి వచ్చిన సందర్భంలో సీతాదేవి కూడా గోదావరి నదిని దేవతగా భావించి, నదిలో లభించే వనరులు మానవ జీవనానికి ఆధారమని వేద పండితులు పేర్కొన్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని, మన జీవనానికి తోడ్పడే ప్రకృతి అంశాలను భగవంతుడిగా భావించి ఆరాధించడం భారతీయ సంస్కృతి, సంప్రదాయాల విశిష్టత అని అన్నారు.

అనంతరం అర్చక స్వాములు వేదమంత్రాల ఉచ్చారణతో కార్యక్రమాన్ని ప్రారంభించి, శంఖనాదం మధ్య పుష్పాలు సమర్పిస్తూ గోదావరి నదికి ఘనంగా హారతి నిర్వహించారు. గోదావరి హారతి సందర్భంగా అర్చకులు నది హారతి ప్రాముఖ్యతను భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా "రామ లక్ష్మణ జానకి జైబోలో హనుమాన్ కి జై" అనే జయ జయధ్వానాలతో గోదావరి పరివాహక ప్రాంతమంతా మారుమోగి, నది తీర ప్రాంతాలు భక్తి భావం తో ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయి భక్తులు మైమరిచిపోయారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ దామోదర్ రావు, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, దేవస్థానం రవీందర్, ఈవో గ్రామపంచాయతీ శ్రీనివాస్ మరియు అధికారులు, అర్చక స్వాములు భక్తులు పాల్గొని గోదావరి నది హారతి కార్యక్రమాన్ని తిలకించారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి...



- బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహా నేత ఎన్టీఆర్...
- రాజకీయాలకు దిశానిర్దేశం చేసిన అన్న ఎన్టీఆర్
- తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్...

పెబ్బేరు జనవరి18 (సి కే న్యూస్)తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు దివంగత నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్న ఎన్టీఆర్ చిత్రపటానికి తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి రామన్ గౌడ్, పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామన్ గౌడ్ మాట్లాడుతూ.. తెలుగు తేజాన్ని, తెలుగు ప్రజల ఔన్నత్యాన్ని ప్రపంచ నలుమూలలకు చాటి చెప్పిన మహానాయకుడు అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్?లో సరికొత్త రాజకీయ చైతన్యానికి తెరలేపిన ఘనత ఆయనకే ద?క్కింద?న్నారు.కిలో రెండు రూపాయలకే బియ్యం పథకం, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, పటేల్--పట్వారి వ్యవస్థ రద్దు, కార్మికులకు పక్కా గృహాలు వంటి సంక్షేమ పథకాల ద్వారా బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపారని గుర్తు చేశారు. ఈ పథకాల ద్వారానే అన్న ఎన్టీఆర్ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు.తెలుగుదేశం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారాన్ని చేపట్టి రాజకీయ చరిత్రలో రికార్డు సృష్టించిన నాయకుడు అన్న ఎన్టీఆర్ అని పేర్కొన్నారు.తెలుగువారి ఆత్మగౌరవం, సామాజిక న్యాయమే లక్ష్యంగా ఆయన రాజకీయ ప్రస్థానం సాగిందని తెలిపారు.సినీ, రాజకీయ రంగాల్లో మకుటం లేని మహారాజులుగా నిలిచిన అన్న ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోతారని అన్నారు.ఆయన అడుగుజాడల్లో నేడు నారా చంద్రబాబు నాయుడు పార్టీని, కార్యకర్తలను కాపాడుకుంటూ ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా వెనకడుగు వేయకుండా ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో టీడీపీకి పూర్వవైభవం రానుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వాకిటి బాలరాజు,తిరుమలేశ్,సుబ్బయ్య శెట్టి,మురళీ గౌడ్,గోల్డ్ బాలస్వామి,బస్వరాజు గౌడ్,విష్ణువర్ధన్ గౌడ్,డాక్టర్ బాషా,నాగరాజు,నాగేంద్రం యాదవ్,మేస్త్రి నరసింహా,రామకృష్ణ,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలి

- ఖమ్మం జిల్లాకు భారీ ఇండస్ట్రియల్ పార్కును కేటాయించాలి
- పాలేరు బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :సర్పంచ్ ఎన్నికల్లో 85శాతం కాంగ్రెస్ మద్దతుదారులను గెలిపించుకొని రాష్ట్రానికి ఖమ్మం జిల్లా తలమానికంగా నిలిచింది రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను రెపరెపలాడించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులను కలిసి జిల్లాలో సాగునీటి పారుదల, విద్య, ఆరోగ్యానికి సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో అన్ని చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగానే జేఎన్టీయూ విశ్వవిద్యాలయం బ్రాంచ్, నర్సింగ్ కళాశాల, సాగునీటిపారుదలలో భాగంగా మున్నేరును పాలేరుకు లింక్ చేయడం వంటి పనులు చేపట్టినట్టు తెలిపారు. ఖమ్మం జిల్లాలో చదువుకున్న నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో ఉన్నారు. వారికి ఉద్యోగాలు కల్పించడమే మిగిలింది భారీ పరిశ్రమలు జిల్లాకు వస్తేనే ఇది సాధ్యమని డిప్యూటీ సీఎం తెలిపారు. ఖమ్మం జిల్లాకు భారీ ఇండస్ట్రియల్ పార్కును కేటాయించాలని దాంతోపాటు ముఖ్యమైన ప్రాజెక్టులను జిల్లాకు అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిప్యూటీ సీఎం కోరారు.

## జల్సే అజ్మతుల్ ఖురాన్ ఓ ఇస్తే బాలియా రంజాన్






జనవరి (18) సి కె న్యూస్ అబ్దుల్లా ఉస్మాన్ నారాయణఖేడ్ జిల్లా సంగారెడ్డి.
వేదిక అక్తర్ పటేల్ కాలని నారాయణఖేడ్ సంగారెడ్డి జిల్లా
ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీ నగేష్ కుమార్ శేట్కార్
1.మొహమ్మద్ మోయినోద్దీన్ ఖురేషి MAC President Narayankhed
2.సయ్యద్ అబ్దుల్ యూనుస్ MAC Voice President Narayankhed
3.మొహమ్మద్ వహీద్ తాహెర్ సాబ్, MAC General Secretary Narayankhed
4.హబీబ్ అబ్దుల్లా జమాలుల్ లైలా MAC Joint Secratary Narayan Khed
5. మొహమ్మద్ సద్దాం
6. వివేకానంద (Ex కౌన్సిలర్)
7. సయ్యద్ అప్సర్ పటేల్ (Akthar Patel Colony General Secretary Narayankhed)
8. ఎం ఎ మొయిద్ (Akthar Patel Colony Vice President Narayankhed)
9. మొహమ్మద్ షబ్బీర్ ముల్సాబ్
10. మొహమ్మద్ పెరోజ్ పటేల్
11.మొహమ్మద్ మౌలానా
12. మహమ్మద్ నజీర్
13. .మొహమ్మద్ జక్కుద్దీన్
14. బుష్ రెడ్డి
15. చామకూర విశ్వనాథ్
16.దీ నర్సింలు
ముఖ్యఅతిథిగా స్పీకర్ గా Maulana Mufti Abdul Qavi Omer Sahab
Hafez Mohammed Shabeer Sahab Speaker
Moulimma Maimouna Baji

ఖురాన్ షరీఫ్ కంప్లీట్ సందర్భంగా నిర్వహించబడినది శ్రీ నగేష్ కుమార్ శేట్కార్ చేతు మీదిగా ఇవ్వబడినవి బహుమతులు అందుకున్న పిల్లలు 1)Hajera,2)Maheen Anjum,3)Heba,4) Ayesha,5)Nikhat,6) Iara,7) Rida,8) Namra,9)Abbu Bakkar,10)Jaweeria,11) Shifa Anjum

## ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య క్యాలెండర్ ఆవిష్కరణ



సి.కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :ఆత్మకూర్ (ఎం) పల్లెర్ల గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన సర్పంచ్ తండ మంజుల నర్సింహా గౌడ్ మాజీ జడ్పీటీసీ నరేందర్ గుప్తా మాజీ ఎంపీటీసీ మల్లారెడ్డి ఈ కార్యక్రమం లో వార్డు మెంబర్ సుదర్శన్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లారెడ్డి మాజీ వార్డు మెంబర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ ఎస్ యూ ఐ నాయకులు సిపిఐ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీఎం సభలో ప్లే కార్డు ప్రదర్శన

- ప్రజా పాలనలో జర్నలిస్టులకు చోటు ఇవ్వండి : ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు విజ్ఞప్తి




సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం జనవరి 19:
జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ పాలేరు నియోజకవర్గం మద్దెలపల్లి లో జరిగిన సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్న బహిరంగ సభలో ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు ప్లే కార్డులను ప్రదర్శించారు.
జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పిన హామీ అమలు చేయాలని గత అనేక సంవత్సరాలుగా విజ్ఞప్తులు చేస్తున్నప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. మంత్రులు చుట్టూ పలుమార్లు తిరిగినా కూడా పరిష్కారానికి నోచుకోలేదు. ఆదివారం ఖమ్మం పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లేందుకు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు తో పాటు పలువురు జర్నలిస్టులు ప్లే కార్డులను సీఎం సభలో ప్రదర్శించటం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి తోపాటు స్టేజి పైన ఉన్న మంత్రులు అందరూ ప్లే కార్డులను గమనించినప్పటికీ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశం ప్రస్తావించకుండా వెళ్లిపోయారు. ప్రజా పాలనలో జర్నలిస్టులకు చోటు కల్పించి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఈ సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రమేష్ బాబు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.


# జర్నలిస్టులకు ఇంటి జాగాలు ప్రకటించాలి

- సీఎం రేవంత్ రెడ్డిని కోరిన టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి 19: ఖమ్మం నగరంలో నిర్వహించిన సీపీఐ శతాబ్ది ఉత్సవాల సభకు విచ్చేసిన సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు సంతోష్ చక్రవర్తి, వారి బృందం కలిసి వినతి పత్రం సమర్పించారు.








సర్దార్ పటేల్ స్టేడియం మైదానంలో, రెండవ గేటు సమీపంలో ముఖ్యమంత్రి సభకు హాజరవుతున్న సమయంలో ఈ భేటీ జరిగింది.
ఈ సందర్భంగా సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ, గత మూడు దశాబ్దాలుగా జర్నలిస్టులు ఇంటి స్థలాల కోసం ఎదురు చూస్తున్నారని, గత ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలుకాలేదని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికైనా స్పష్టమైన ప్రకటన చేసి జర్నలిస్టుల గూడు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. జర్నలిస్టుల వృత్తి భద్రతకు, కుటుంబ స్థిరత్వానికి ఇంటి జాగాలు అత్యవసరమని వినతి పత్రంలో పేర్కొన్నారు.
సభకు హాజరవుతున్న తరుణంలో సమయాభావం కారణంగా ముఖ్యమంత్రి ఈ అంశాన్ని సూచన ప్రాయంగా స్వీకరించినట్లు, ఫోటోలకు కూడా సమయం లేదని సౌమ్యంగా తెలియజేశారని టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజెఎఫ్, (టీబీజేఏ) జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా,ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు వెలుగోటి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి కుంభం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రుచులకు రేవంత్ ఫిదా!



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం : అచ్చమైన తెలంగాణ ఇంటి వంటల రుచులౌ ఆత్మీయ ఆతిథ్యరౌ సంప్రదాయ పరిమళరౌ ఇవన్నీ కలిసిన ప్రత్యేక విందు ఖమ్మంలో జరిగింది. ఆదివారం ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసంలో ఘనమైన తెలంగాణ వంటకాల విందు ఏర్పాటు చేశారు.
- సీఎం ఫిదా
మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆహ్వానంతో ఏర్పాటు చేసిన ఈ విందులో స్వచ్ఛమైన తెలంగాణ రుచికి సీఎం రేవంత్ రెడ్డి ఫిదా అయ్యారు. "భోజనం అదిరిందౌ ఆతిథ్యం మెరిసింది" అన్నట్టుగా సాగిన ఈ విందులో తెలంగాణ నేటివిటీ ప్రతి వంటకంలో ఉట్టిపడింది. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం, సహచర మంత్రులు, ఇతర ముఖ్యులు విందుకు హాజరయ్యారు. ఇది పక్కా తెలంగాణ ఇంటి వంట రుచి అని పేర్కొన్నారు. తెలంగాణ స్టైల్లో వండిన ఘాటైన నాటుకోడి పులుసౌనోరూరించే రొయ్యల ఇగురౌచేపల కూరౌ అదిరిపోయే మటన్ ఫ్రైౌప్రత్యేక రుచితో చేసిన మటన్ కీమా రుచి చూసిన సీఎం వాటిని ఇష్టంగా ఆరగించారు. దాదాపుగా 17 రకాల నోరూరించే వంటకాలతో సీఎంకు రాజభోజనం వడ్డించారు.
- వంటింటిని పర్యవేక్షించిన మంత్రి సతీమణి మాధురి
ఈ విందులో మంత్రి సతీమణి పొంగులేటి మాధురి ప్రతి వంటకం సంప్రదాయ రుచులు తగ్గకుండా ఉండేలా స్వయంగా పర్యవేక్షించి తయారు చేయించారు.
మాంసాహారం... శాఖాహారం రెండూ విశేషమే
మాంసాహారంతో పాటు వేడివేడి జొన్న రొట్టెలు, రుచికరమైన వెజ్ పలావ్, క్యారెట్--కొబ్బరి ఇగురు, పచ్చిమిర్చి పచ్చడి వంటి శాఖాహార వంటకాలు కూడా సీఎంను విశేషంగా ఆకట్టుకున్నాయి.
శాలువా సత్కారం...హస్తకళా బహుమతి
భోజనం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శాలువాతో సత్కరించి, హస్తకళా పెయింటింగ్?ను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దంపతులు, మంత్రి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి బహూకరించారు.

# చింతకాని మండలంలో డిప్యూటి సీఎం పర్యటన

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. మండలంలో పలు అభివృద్ధి పనులకు నేడు19 వ తారీఖున తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క శంకుస్థాపన చింతకాని మండల సర్వతోముఖాభివృద్ధికి మరొక కీలకమైన ముందడుగు..




సమయం :మధ్యానం 12:00 గంటలు
వందనం--కొదుమూరు రెండో దశ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు ?35.75 కోట్లు
వందనం--పుట్టకోట జెడ్పీ రోడ్డు వయా చింతకాని మండలం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం వరకు =/ఖీ =డదీ రహదారి అభివృద్ధికి ?3.50 కోట్లు
వందనం ఎస్సీ కాలనీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి ?1.85 కోట్లు
ఈ మహోత్సవ కార్యక్రమానికి చింతకాని మండల కాంగ్రెస్ నాయకులు అనుబంధ సంఘల నాయకులు కాంగ్రెస్ శ్రేణులు ,మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్ని భట్టి చింతకాని మండల పర్యటన విజయవంతం చేయగలరని విజ్ఞప్తి చెస్తూ
అంబటి వెంకటేశ్వరరావు
వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, మత్కేపల్లి
మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,చింతకాని

# విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం.... సీఎం రేవంత్ రెడ్డి

- నర్సింగ్ కళాశాలలో జపనీస్, జర్మన్ భాషలు నేర్పేందుకు చర్యలు
- 108 కోట్ల 60 లక్షలతో నిర్మించే జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలకు శంకుస్థాపన
- 162 కోట్ల 54 లక్షలతో మున్నేరు నుండి పాలేరు లింక్ కెనాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన
- 45 కోట్ల 50 లక్షలతో కూసుమంచి 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన
- 25 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాలకు ప్రారంభోత్సవం
- 19 కోట్ల 90 లక్షల 50 వేలతో నిర్మించిన వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రారంభోత్సవం
- ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి




సికె న్యూస్ ప్రతినిధి ఏదులాపురం, జనవరి- 19:విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
ఆదివారం ఖమ్మం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లతో కలిసి పర్యటించారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రికి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ ఘన స్వాగతం పలికారు.
పాలేరు నియోజకవర్గ పరిధి ఏదులాపురం మునిసిపాలిటీ పరిధిలో 108 కోట్ల 60 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నూతన భవనాలకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసి భూమి పూజ నిర్వహించారు. కూసుమంచిలో 5 ఎకరాల విస్తీర్ణంలో 45 కోట్లతో నిర్మించనున్న 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి, 162 కోట్ల 54 లక్షలతో మున్నేరు పాలేరు లింక్ కేనాల్ నిర్మాణ పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.
అలాగే 25 కోట్ల రూపాయలతో 5 ఎకరాల విస్తీర్ణంలో నూతనంగా నిర్మించిన నర్సింగ్ కళాశాలను, మద్దులపల్లిలో 23 ఎకరాల విస్తీర్ణంలో దాదాపు 20 కోట్ల రూపాయలతో నిర్మించిన మార్కెట్ యార్డును ప్రారంభించారు.
అనంతరం నర్సింగ్ కళాశాలలో విద్యార్థులతో సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థినులకు నర్సింగ్ కళాశాల నూతన భవన ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్య, వైద్యం ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్య, నాణ్యమైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు.
సమాజంలో వైద్య రంగానికి అత్యంత విలువ ఉందని, ఆపద సమయంలో ప్రజలు నమ్మకంతో ఆసుపత్రులకు వస్తారని, విధుల నిర్వహణలో చిన్న నిర్లక్ష్యం చూపిన ప్రాణ నష్టం, ఒక కుటుంబం జీవనాధారం కోల్పోయే ప్రమాదం ఉంటుందని, కాబట్టి విధి నిర్వహణలో వ్యక్తిగతంగా ఉన్న ఇబ్బందులు, సమస్యలను పక్కన పెట్టాలని అన్నారు.
విధుల నిర్వహణలో బాధ్యతతో నర్సులు పని చేయాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనే కాకుండా విదేశాలలో కూడా బీఎస్సి నర్సింగ్ చదివిన విద్యార్థులకు మంచి డిమాండ్ ఉందని అన్నారు. గతంలో ఇంజనీరింగ్ చదివిన వారికి విదేశాలలో ఎక్కువ అవకాశాలు దక్కాయని, నేడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని వైద్య రంగంలో అనేక ఉపాధి అవకాశాలు విదేశాలలో ఉన్నట్లు సీఎం రేవంత్ తెలిపారు.
జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా పర్యటనలో అక్కడ లక్షలాదిగా నర్సుల కొరత ఉన్నట్లు గుర్తించామని అన్నారు. జపాన్ లో ఏజింగ్ సమస్య వల్ల అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మన నర్సింగ్ విద్యార్థులకు అక్కడ సాఫ్ట్వేర్ ఇంజనీర్ కంటే ఎక్కువ జీతభత్యాలతో ఉపాధి అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు.
మన విద్యార్థులకు అక్కడి భాష, సంస్కృతి నేర్పేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నర్సింగ్ కళాశాలలో జపనీస్, జర్మన్ భాషలు నేర్పేందుకు అవసరమైన చర్యలు చేపట్టామని అన్నారు. జపాన్, జర్మనీ ప్రభుత్వాలతో తెలంగాణ ప్రభుత్వం అవసరమైన ఒప్పందాలు చేసుకున్నట్లు సీఎం తెలిపారు.
నర్సింగ్ విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ఆదర్శవంతంగా విధులు నిర్వహించాలని, నర్సింగ్ విద్యార్థినులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు సీఎం తెలిపారు.
డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిధులు మంజూరు చేసి నర్సింగ్ కళాశాల నిర్మించామని, ఇక్కడ చదివే విద్యార్థినులను దృష్టిలో పెట్టుకుని అవసరమైన అన్ని మౌళిక వసతులను కల్పించడం జరిగిందని అన్నారు.
రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత నర్సింగ్ కళాశాలతో పాటు హాస్టల్ భవనాలను అధునాతన సాంకేతికతను వినియోగిస్తూ మంచి సదుపాయాలతో నిర్మించడం జరిగిందని , దీనికి సహకరించిన ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం లకు మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
నర్సింగ్ విద్యార్థినులు మాట్లాడుతూ మంచి నర్సింగ్ కళాశాల భవనం అందించినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అందించిన సదుపాయాలను వినియోగించు కుంటూ భవిష్యత్తులో వైద్య రంగంలో రోగులకు మంచి సేవ చేస్తామని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఎంపీ లు రామసహాయం రఘురాం రెడ్డి, మల్లు రవి, ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్టా రాగమయి, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, మువ్వా విజయ్ బాబు, నాయుడు సత్యనారాయణ, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాధ బాబు, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే జనవరి నాటికి మున్నేరు-పాలేరు లింక్ కాలువ ప్రాజెక్టును పూర్తి చేస్తాం.

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :,2027 నాటికి మున్నేరు-పాలేరు లింక్ కాలువ ప్రాజెక్టును పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ ప్రాజెక్టును ప్రారంభించి మూడు జిల్లాలకు ఆయకట్టు స్థిరీకరణతో పాటు కొత్త ఆయకట్టుకు నీరు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఆదివారం రోజున ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గ పరిధిలోని మద్దులపల్లి గ్రామంలో 162.54 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న మున్నేరు-పాలేరు లింక్ కాలువ పనులకు ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తక్కువ వ్యయంతో ఎక్కువ ప్రయోజనం పొందేలా రూపొందించిన ఈ ప్రాజెక్టు ఖమ్మం,మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలకు వరప్రదాయనిగా మరనుందన్నారు.
వరదలు సంభవిస్తున్న సమయంలో వృధాగా సముద్రంలో కలుస్తున్న అదనపు నీటిని 9.6 కిలోమీటర్ల పొడవైన లింక్ కాలువ ద్వారా నేరుగా వరద రూపంలో పాలేరు రిజర్వాయర్ కు మళ్లించడమే ప్రభుత్వ ముఖ్యోద్దేశమని ఆయన తెలిపారు. అటువంటి ప్రాజెక్టుకు ఈ రోజు శంకుస్థాపన చేయడం చారిత్రక ఘట్టంగా ఆయన అభివర్ణించారు. అటువంటి ఈ ప్రాజెక్టును నిర్ణీత గడువు జనవరి,2027 నాటికి పూర్తి చేసేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకున్నామన్నారు. 167 కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వం నిర్మిస్తున్న ఈ ప్రాజెక్టు బహుళప్రయోజనాలతో కూడు కున్నదని తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం కలిగిలే దీనిని రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ఖమ్మం జిల్లాలోని పాలేరు దిగువ భాగంలో ఉన్న నాగార్జున సాగర్ ఎడమ కాలువ పరిధిలోని 1.38 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటి స్థిరీకరణ జరుగుతుందని, సూర్యాపేట జిల్లాలోని ఎగువ భాగంలో ఉన్న మరో 40,000 వేల ఎకరాలకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన తెలిపారు. అంతేగాకుండా ఎస్.ఆర్.ఎస్.పి పేజ్-2 బలోపేతం అవ్వడంతో పాటు కాలానుగుణంగా 56000 ఎకరాల నుండి 76000 ఎకరాలకు లబ్ది చేకూరుతుందని ఆయన చెప్పారు. వరద కాలువ ద్వారా నిర్మితమయ్యో ఈ ప్రాజెక్టు నీటిని వినియోగించడం ద్వారా సీతారామ ఎత్తిపోతల పథకానికి అవుతున్న 120 కోట్ల విద్యుత్ చార్జీల భారం నుండి బయట పడతామన్నారు. అంతేగాకుండా పాలేరు దిగువన ఉన్న ప్రస్తుత హైడల్ ప్రాజెక్ట్ ద్వారా 2 మేఘవాట్ల విద్యుత్ ఉత్పత్తికి ఆస్కారం ఏర్పడుతుందన్నారు. పైగా వరదల సీజన్ లో ఖమ్మం, సూర్యాపేట,మహబూబాబాద్ జిల్లాలో సంభవించే ముప్పు నుండి బయటపడతమని ఆయన చెప్పారు. దీనికి తోడు మిషన్ భగీరదకు సంవత్సరానికి 4.7 టి.యం.సి ల నీటిని తరలించడం ద్వారా ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలలకు సమృద్ధిగా త్రాగునీటి సరఫరా మెరుగు పడుతుందన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకాన్ని వేగవంతంగా పూర్తి చేసేందుకు అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా 6.8 లక్షల ఎకరాలకు గోదావరి నీళ్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రాజెక్టును పూర్తి చేసేందుకే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంచనా వ్యయాన్ని 13000 కోట్ల నుండి 19,000 కోట్లకు సవరించి పనులు వేగవంతం చేయడంతో పాటు ఈ ప్రాజెక్టుకు అవసరమయ్యే 67 టి.యం.సి ల నీటి కేటాయింపును సాధించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని ఆయన చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మూడు పంప్ హౌజ్ లను ప్రారంభించిందని నాలుగో పంప్ హౌజ్ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. బి.ఆర్ ఎస్ పాలనలో జరిగిన నిర్లక్ష్యం రైతుల పాలిట శాపంగా మారిందని ఆయన మండిపడ్డారు. ప్రాజెక్టుల పూర్తికి ప్రజాప్రతినిధులు, ప్రజలు,పార్టీ యంత్రాంగాన్ని భాగస్వామ్యం తప్పనిసరి అని ఆయన ఉద్బోధించారు. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి తదితరుల సహకారంతో ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల రైతాంగం జీవితాల్లో వెలుగులు నింపనున్న మున్నేరు-పాలేరు లింక్ కెనాల్ ను త్వరితగతిన పూర్తి చేయడమే ప్రభుత్వం ముందున్న కర్తవ్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# పాముకు కోరల్లో విషం.. విపక్షానికి ఒంటి నిండా విషమే!

- మున్సిపల్ ఎన్నికల్లోనూ డిపాజిట్లు గల్లంతు కావాలి : మంత్రి పొంగులేటి
- 69 శాతం పంచాయతీల స్ఫూర్తితో పట్టణాల్లోనూ పాగా వేద్దాం
- పేదవాడి పక్షపాతిగా ప్రజా ప్రభుత్వం.. విపక్షాల కారుకూతలు నమ్మొద్దు
- మద్దులపల్లి వేదికగా రూ. 361.55 కోట్ల అభివృద్ధి పనులకు 'సీఎం రేవంత్' శ్రీకారం




సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం : "పాముకు కేవలం కోరల్లోనే విషం ఉంటుంది.. కానీ పదేళ్లపాటు రాష్ట్రాన్ని దోచుకుని, అప్పుల పాలు చేసిన ఆ నాయకులకు ఒంటి నిండా విషమే ఉంది. వారు చేసిన పాపాలు బయటపడతాయనే భయంతో ప్రజా ప్రభుత్వంపై నిత్యం విషం కక్కుతున్నారు" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం మద్దులపల్లిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపిన ఆయన, విపక్షాల తీరును ఎండగట్టారు.
- ప్రజా తీర్పుతో చెంప చెళ్లుమంది!
అసెంబ్లీ, పార్లమెంటు, కంటోన్మెంట్ బై ఎలక్షన్లలో ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్ కు పట్టం కట్టారని పొంగులేటి గుర్తు చేశారు. "సెమీ ఫైనల్స్ అని కారుకూతలు కూస్తున్న చిచ్చర పిడుగులకు, టిల్లులకు మొన్నటి పంచాయతీ ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 69 శాతం గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ గెలుచుకోవడం మా ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన రెఫరెండం. ఇదే జోరు మున్సిపల్ ఎన్నికల్లోనూ కొనసాగాలి. ఉమ్మడి జిల్లాలోని ఏడు మున్సిపాలిటీలు, కార్పొరేషన్?లో ప్రత్యర్థుల డిపాజిట్లు గల్లంతు చేసి, కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి" అని శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.
- వృథా జలాలకు అడ్డుకట్ట.. సాగుకు భరోసా
జిల్లా ప్రగతిలో సాగునీటి ప్రాజెక్టులు చారిత్రక మైలురాయిగా నిలుస్తాయని మంత్రి పేర్కొన్నారు. రూ. 162.54 కోట్లతో నిర్మించే మున్నేరు-పాలేరు లింక్ కెనాల్ ద్వారా 1.50 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని వివరించారు. రూ. 108.60 కోట్లతో జేఎన్ టీయూ ఇంజినీరింగ్ కళాశాల, రూ. 45.50 కోట్లతో కూసుమంచిలో 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణాలకు శ్రీకారం చుట్టడం జిల్లా యువతకు, పేదలకు వరమని కొనియాడారు.
- కార్యకర్తలే నా బలం..
తమను గెలిపించడానికి అహోరాత్రులు శ్రమించిన కార్యకర్తలను ప్రజాప్రతినిధుల స్థానంలో కూర్చోబెట్టే బాధ్యత తమదేనని మంత్రి భరోసా ఇచ్చారు. "మీ కష్టాన్ని నేను మరువను. పేదవాడికి భద్రత, భరోసా కల్పించడమే ధ్యేయంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో మా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఎన్ని అడ్డంకులు వచ్చినా అభివృద్ధి ఆగదు" అని స్పష్టం చేశారు.

## చిన్న మండవ గ్రామం లో ఎన్టీఆర్ 30వ వర్ధంతి ఘనంగా నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం చిన్న మండవ గ్రామంలో తెలుగు ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన జనహృదయనేత తెలుగు ప్రజల ఆరాధ్య దైవం తెలుగుజాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ దేశాలకు చాటి చెప్పిన మహనీయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కీర్తిశేషులు స్వర్గీయ పద్మశ్రీ డాక్టర్ అన్న నందమూరి తారకరామారావు 30 వ వర్ధంతి సందర్భంగా అన్న ఆశయ సాధనకు కృషి చేస్తూ ఆ మహనీయునికి ఘనంగా నివాళులు వేడుకలు చిన్న మండవ గ్రామంలో నిర్వహించారు. గ్రామం ఉన్న విగ్రహానికి పుల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు పర్చగాని గోపి, నందమూరి తారక రామారావు అభిమానులు పర్చగాని వీరబాబు, మరీదు లక్ష్మీనారాయణ, పర్చగాని వెంకటేశ్వర్లు,పర్చగాని మరీదు నరసింహారావు, వెంకట్ రాములు,పర్చగాని పర్చగాని కృష్ణ, సైదులు, కృష్ణ, ఫ్రాన్సిస్, కాశిమాల నాగేశ్వరరావు, పి ఎల్లయ్య దోకుపర్తి వెంకటేశ్వర్లు మోచర్ల చంటి, అచ్చిబాబు, అంతోనే, షేక్ సైదా వలి మరియు నందమూరి తారక రామారావు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నాగులవంచలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** మండల పరిధిలోని నాగులవంచలో బైపాస్ రోడ్డుపై ఉన్న ఎన్టీఆర్ విగ్రహం దగ్గర తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామస్తులు ఘనంగా నివాళులర్పించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండలు వేసి స్వీట్లు పంపిణీ చేశారు .కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఏటుకూరు రవి, పసుపులేటి శ్రీనివాసరావు,అనగాని శ్రీనివాసరావు ,అనగాని జానకి , బైరు రామ్మూర్తి, బల్లి నాగేశ్వరరావు, కంచర్ల తిరుపతిరావు, తోటకూరి శ్రీనివాసరావు, ధర్మపురి వీర కోటి,మంద నాగేశ్వరరావు,

మేడ వెంకటేశ్వర్లు ,గ్రామ పెద్దలు వంకాయలపాటి లచ్చయ్య, సామినేని బాబురావు, అంబటి శాంతయ్య, కొమ్మినేని వెంకటేశ్వరరావు, నెల్లూరు రమేష్,వంకాయలపాటి వెంకన్న, బట్టు తిరుపతిరావు, అంబటి సత్యనారాయణ, ఆలస్యం శంకర్, కన్నీటి శ్రీరామ్ ,అంబటి శాకేత్, అంబటి బాబు,కందిమల్ల నాగేశ్వరరావు, అనగాని వీరనాగులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి ఫోటోతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్ ముద్రించిన నూతన సంవత్సర క్యాలండర్ ను తిరుమలాపురం గ్రామంలో ఆవిష్కరించినారు ఈ కార్యక్రమంలోగ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి వీరయ్య, చింతల రామారావు, గోద వెంకటేశ్వర్లు, బండి నాగభూషణం, బండి నాగేశ్వరావు, వేముల కోటేశ్వరరావు, చింతల వెంకటేశ్వర్లు, బండి అంజయ్య, బండి చంద్రరావు, బండి లక్ష్మీపతి, బండి వద్దండయ్య, ఏడో వార్డ్ నెంబర్ దారేల్లి సురేష్, కొమ్ము కిషోర్, చాపలమడుగు ప్రభాకర్, హరీష్, చాపల మడుగు శీను, చాపలమడుగు నాగేష్, రాజుల రాంబాబు, రాజోలు గోపి, గోదా శీను, రాజోల వెంకటేష్, చేబ్రోలు రాకేష్, నరాల వెంకటేష్, మడుపల్లి గోపిలాల్, బండి తిరుపయ్య, చాపలమడుగు శాంతి కుమార్, బండి నాగరాజు, సుర్ణకంటి వెంకయ్య, బండి హరీష్, మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు

## పొద్దుటూరులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తెలుగు ప్రజల ఆరాధ్య దైవం తెలుగు ప్రజల గుండెల్లో కొలువైన మహానేత విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ డాక్టర్ అన్న నందమూరి తారకరామారావు 30 వ వర్ధంతి సందర్భంగా ప్రొద్దుటూరు గ్రామంలోని సెంటర్లో ఉన్న అన్న నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ప్రొద్దుటూరు గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ పెంట్యాల పుల్లయ్య ప్రొద్దుటూరు గ్రామ యువ నేత శ్రీ గుర్రం రమేష్ గారు ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ శ్రీ మొగిలి కృష్ణయ్య ప్రొద్దుటూరు గ్రామ ఉపసర్పంచ్ శ్రీ గుర్రం చిట్టి ప్రొద్దుటూరు గ్రామ మాజీ సర్పంచులు శ్రీ తుడుం రాజేష్ శ్రీ కంబాల వెంకట గారు ప్రొద్దుటూరు గ్రామ మాజీ ఉపసర్పంచ్ శ్రీ తుళ్లూరు అచ్చయ్య శ్రీ నున్న సీతారాం గారు మరియు అన్న నందమూరి తారక రామారావు అభిమానులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఎన్టీఆర్, వైయస్సార్ స్ఫూర్తితో పేదలకు సంక్షేమ కార్యక్రమాలు.... సీఎం రేవంత్ రెడ్డి

### ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి మద్దులపల్లిలో ప్రజా ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్




**సికె న్యూస్ ప్రతినిధి ఏదులాపురం, జనవరి 19:** ఎన్టీఆర్, వైయస్సార్ స్ఫూర్తితో పేదలకు సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం ఖమ్మం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇంచార్జి మంత్రి వాకాటి శ్రీహరి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావులతో కలిసి పర్యటించి మద్దులపల్లిలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ప్రజలు తనకు ఎల్లప్పుడూ అండగా ఉన్నారని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఎన్టీఆర్, వైఎస్సార్ పేర్లు శాశ్వతంగా నిలిచి పోతాయని తెలిపారు. గతంలో తెలుగు వారు అంటే మద్రాసీలు అనే పేరు ఉండేదని, తెలుగువారి ఆత్మ గౌరవానికి ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప నాయకులు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఈ వేదిక నుంచి వారికి నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. పేదలు కడుపు నిండా అన్నం తినాలని ఉద్దేశ్యంతో ఆ రోజులలో రెండు రూపాయ లకు కిలో బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టారని, మన రాష్ట్ర ప్రభుత్వం నేడు మూడు కోట్ల 17 లక్షల మంది లబ్ధిదారులకు నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేస్తూ పేదల ఆకలి తీరుస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో అర్హులైన నిరు పేదలందరికీ నూతన రేషన్ కార్డులు జారీ చేశామని, ఇంకా ఎవరైనా రేషన్ కార్డు లేని అర్హులు ఉంటే వెంటనే మంజూరు చేస్తామని అన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రైతులకు ఉచిత కరెంటుపై మొదటి సంతకం చేయడమే కాకుండా 1300 కోట్ల విద్యుత్ బకాయిలు రద్దుచేసి, వేలాది మంది రైతులపై ఉన్న కేసులను తొలగించిన మహానుభావుడు వైఎసచవతీతీచర్ అని అన్నారు. ఆయన స్ఫూర్తితో నేడు 24 గంటల పాటు రైతులకు ఉచిత విద్యుత్ అందించడంతో పాటు పేదలకు నెలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ 52 లక్షల పేదల కుటుంబాలకు, 30 లక్షల పంపు సెట్ లకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఉండాలని గతంలో వైయస్సార్ 25 లక్షల ఇండ్లు నిర్మిస్తే, గత పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట మోసం చేశారని సీఎం విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి భద్రాచలంలో శ్రీరామ చంద్రమూర్తి సాక్షిగా ప్రవేశ పెట్టామని అన్నారు. ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కూడా ఖమ్మం జిల్లాలో ప్రారంభించామని అన్నారు. ఏప్రిల్ నెల తర్వాత పట్టణ ప్రాంతాలలో ఉన్న పేదలకు రెండవ విడత ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే బాధ్యత తీసుకుంటామని అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఇరిగేషన్, ఎడ్యుకేషన్, హెల్త్ రంగాలకు సంబంధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అవసరమైన అన్ని పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో చేపట్టామని అన్నారు. ఇరిగేషన్ కు సంబంధించిన మున్నేరు పాలేరు లింకు, ఎడ్యుకేషన్ సంబంధించి జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల శంకుస్థాపన, నర్సింగ్ కళాశాల ప్రారంభోత్సవం, హెల్త్ కు సంబంధించి కూసుమంచిలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి లభించే విధంగా అవసరమైన పరిశ్రమలను కూడా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు తీసుకొని రావలసిన అవసరం ఉందని అన్నారు. జిల్లాకు పరిశ్రమల పార్కు ప్రత్యేకంగా మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని డిప్యూటీ సీఎం కోరారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 50 నుంచి 60 టీఎంసీల మున్నేరు నది జలాలు వృధాగా బంగాళాఖాతంలో కలుస్తున్నాయని, ముల్కనూర్ గ్రామం వద్ద చెక్ డ్యాం నుంచి 9.6 కిలో మీటర్ల గ్రావీటి కాల్వ ద్వారా మున్నేరు పాలేరు లింక్ కేనాల్ పనులకు ప్రభుత్వం 162 కోట్లతో చేపట్టామని, ఈ ప్రాజెక్టు ద్వారా 2 మెగా వాట్ల హైడల్ విద్యుత్ ఉత్పత్తి, లక్షా 50 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని అన్నారు. గత పాలకుల పాలనలో సీతారామ ఎత్తిపోతల పథకం డిస్ట్రిబ్యూటరీ కెనాల్ నిర్మాణానికి ఒక ఎకరం కూడా భూ సేకరణ చేయలేదని విమర్శించారు. గోదావరి నది జలాల ద్వారా ఖమ్మం జిల్లాలో ఆరు లక్షల 80 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు పనులు వేగవంతం చేశామని అన్నారు. 4వ పంప్ హౌస్ పనులు వేగవంతం అవుతున్నాయని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత సీతారామ ఎత్తిపోతల పథకానికి 67 టిఎంసిల నీటి కేటాయింపు చేయడం జరిగిందని అన్నారు. మున్నేరు పాలేరు నది లింక్ కేనాల్ ద్వారా ప్రతి సంవత్సరం దాదాపు 120 కోట్ల విద్యుత్ ఆదా అవుతుందని అన్నారు. మున్నేరు పాలేరు లింక్ కాల్వ పనులు సంవత్సరంలోగా పూర్తి చేసి ప్రారంభిస్తామని అన్నారు. జిల్లా ఇంచార్జి మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ అతి తక్కువఖర్చుతో లక్ష యాభై వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కోసం మున్నేరు పాలేరు లింకు పనులను ప్రజా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. పేద ప్రజల కోసం ప్రజా ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు పంచాయతీ ఎన్నికలలో ఆమోదం తెలిపిన విధంగానే రాబోయే మున్సిపల్ ఎన్నికలలో కూడా ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గోదావరి జలాలను ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న 10 అసెంబ్లీ నియోజకవర్గాలకు తరలించాలనేదే తన లక్ష్యమని చెప్పారు. సీతారామ ఎత్తిపోత్తల పథకం సవరించిన అంచనాలకు ప్రభుత్వం ఇటీవల ఆమోదం తెలిపిందని, కాల్వల నిర్మాణానికి భూ సేకరణ చేస్తున్నామని, భవిష్యత్తులో కృష్ణ జలాలు ఇబ్బందులు ఉన్నప్పటికీ నాగార్జున సాగర్ 3 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కోసం గోదావరి జలాలను వినియోగిస్తామని అన్నారు. మంచినీటికి, సాగునీటికి ఇబ్బందులు పడుతూ కరువుతో తల్లాడిన పాలేరు నియోజకవర్గంలో భక్త రామదాసు ప్రాజెక్టు పూర్తి చేసి పసిడి పంటలు, పామాయిల్ హబ్ గా తీర్చిదిద్దామని అన్నారు. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రైతులు వాణిజ్య పంటలు పండించి ఆర్థికంగా బలోపేతం అయ్యే విధంగా చర్యలు చేపట్టామని అన్నారు. అన్ని గిరిజన తండాలకు రహదారులు వేసే అవకాశం, నాలుగు మండలాలకు జాతీయ రహదారులు తీసుకొచ్చే అవకాశం తనకు కలిగిందని తెలిపారు.

రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ బంగాళాఖాతంలో వృథాగా కలిసే మున్నేరు నది జలాలను 9.6 కిలో మీటర్ల మేర త్రవ్వి గ్రావిటీ కెనాల్ ద్వారా పాలేరు రిజర్వాయర్ లో కలిపేందుకు 162 కోట్లతో చేపట్టిన మున్నేరు పాలేరు లింక్ కెనాల్ పనులకు నేడు శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉందని, దీని ద్వారా నాగార్జున సాగర్ క్రింద ఉన్న లక్షా 50 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని అన్నారు. గ్రామ పంచాయతీ ఫలితాలు అద్భుతంగా వచ్చాయని, అదే విధంగా ఖమ్మం జిల్లాలోని మున్సిపాలిటీలు, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కు జరగబోయే ఎన్నికలలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ లు రామసహాయం రఘురాం రెడ్డి, మల్లు రవి, ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్టా రాగమయి, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వరరావు, మువ్వా విజయ్ బాబు, నాయుడు సత్యనారాయణ, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.


## పుట్ట వెంకటేశ్వరరావు కు ఘనంగా పలువురు నివాళులు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**

చింతకాని మండలం పరిధిలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన పుట్ట వెంకటేశ్వర్లు 11జనవరి 2026 తేదీన రాత్రి ఎనిమిది గంటలకు అనారోగ్యంతో మృతి చెందినారు "వారి ఆత్మకు శాంతి కలగాలని,భగవంతుడు కుటుంబ సభ్యులకు ధైర్యమివ్వాలి," "వారి మరణం మాకు తీరని లోటు. "కీర్తిశేషులు పుట్ట వెంకటేశ్వర్లు " చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పిస్తూ, కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతి తెలియజేశారు వారి కుటుంబానికి ఎల్లవేళలా తోడుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు మంకెన రమేష్, వైస్ ఎంపీపీ గురుజాల హనుమంతరావు, బి ఆర్ఎస్ మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, వంకాయల పాటి లచ్చయ్య, ఎక్స్ ఎంపీపీ పొన్నికంటి రత్నాకర్, బండి యాకోబు, బండి రామారావు, మదర్ సాహెబ్, గోగుల నరసింహారావు, బండి రాములు, గోదా వెంకన్న, మడిపల్లి మంగారావు, మడిపల్లి రామకృష్ణ, మడిపల్లి సైదులు, చిన్న మల్లయ్య, దేవేందర్, రమేష్, పుట్ట సురేష్, సూర్నాకంటి నాగేశ్వరావు ,మరీదు రామ్ లక్ష్మణ్, చింతల రామకృష్ణ, నాగలికొశీడమాజీ సర్పంచ్ చాట్ల సురేష్, గడ్డం శీను, తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మరియు బంధువులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## గ్రామ సర్పంచ్ చిన్నం బీరప్ప మరియు మాజీ ఎంపిటీసి మర్యాల వెంకటేశ్వర్లు మంత్రివర్యులు శ్రీ వెంకటరెడ్డి మరియు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.



**సి.కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్** ఈ సందర్భంగా ఊరు అభివృద్ధికి సంబంధించిన పనుల కోసం మరియు మన గ్రామం(ఉప్పలపహాడ్) నుండి మోదుబావిగూడెం వరకు కొత్తగా దీ రోడ్డు మంజూరు చేయాలని మరియు గ్రామానికి అనుసంధానంగా ఉన్న ఇతర కనెక్టివిటీ రోడ్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. మన విన్నపంపై మంత్రి మరియు ఎమ్మెల్యే, అత్యంత సానుకూలంగా స్పందించడం జరిగింది.

## సిపిఐ బహిరంగ సభకుసర్పంచ్ పర్చ రామచంద్రరావు ఆధ్వర్యంలో ఐదు అశోక లేలాండ్స్ 70 బైక్స్ మరియు 3ఆటోలతో సభకు





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఖమ్మంలో జరిగే సిపిఐ పార్టీ వందేళ్ళ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ చింతకాని మండలం చిన్నమండవ గ్రామ నుంచి ఐదు అశోక్ లేలాండ్స్ 3ఆటోలు మరియు 70 బైకులు తో గ్రామం నుంచి సభకు సుమారుగా 400 పైగా జనాభా వెళ్లడం జరిగింది...

## ఆర్ సి ఎం చర్చిలో ఫాదర్ రాఫైల్ ఆధ్వర్యంలో ఉదయం కాల పూజ కార్యక్రమంలోపాల్గొన్న సర్పంచ్ దంపతులు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం తిరుమలాపురం గ్రామంలోని=జవీ చర్చిలో సామాన్య 2వ ఆదివారం ఉదయం 10 గంటలకు ఫాదర్ రాఫెల్ ఆధ్వర్యంలో స్వస్థత ప్రార్థన మరియు ఉదయకాల పూజా కార్యక్రమం చర్చి ఆవరణలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరుమలాపురం గ్రామ సర్పంచ్ దంపతులు చాపలమడుగు వీరబాబు &దీపిక వారి చేతులు మీదుగా రోమన్ క్యాథలిక్ చర్చి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ కాపరి బల్లి జయరాజు. సంఘస్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు!

## 14 వ వార్డులో రోడ్లకు మరమ్మత్తులు

# సర్పంచ్ కు కృతజ్ఞతలు

**జనవరి 18 (సీ కే న్యూస్) చేగుంట** /చేగుంట పట్టణంలో 14 వ వార్డులో, రవాణా సౌకర్యాని శిథిలావస్థలో ఉండగా ఏదైనా ఎమర్జెన్స్ అవసరాలు నిమిత్తం సరిఅయిన రోడ్ సౌకర్యం లేక మాకు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నామని వారు తెలియజేశారు 14వ వార్డు ప్రజల ఇబ్బందులను వెంటనే స్పందించి, విషయాన్ని సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా, స్పందించి రోడ్డును మొరంతో బాగుచేయడం జరిగింది. దీనితో ఎన్నో రోజుల నుండి రోడ్డు బాగాలేక ఇబ్బందులు పడిన కాలనీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తూ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, వార్డు సభ్యుడు ఆకుల సుఖేందర్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడ్ల నవీన్, గణేష్, శివ, యాదగిరి, సురేందర్, లక్ష్మణ్,కిషన్,శ్రీశైలం,రమేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.







### పర డ గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో ఒకటి, ఏడవ వార్డు నెంబర్లు

## అత్యధిక మెజార్టీతో గెలిచిన సందర్భంగా బెస్ట్ ఫ్రెండ్స్ గ్రూప్ చిరు సన్మానం

గ్రామ సర్పంచ్ కొలిపాక సురేందర్ గౌడ్

సి కె న్యూస్ షేక్ అజీజ్: కట్టంగూర్ మండలంలోని పర డ గ్రామంలో స్థానిక ఎలక్షన్లో పరడ గ్రామంలో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సర్పంచ్ కొలిపాక సురేందర్ గౌడ్,ఒకటవ వార్డు నెంబర్ బద్దం ఉత్తరమ్మ రాములు, ఏడవ వార్డు నెంబర్ కొండూరు శివ, లకు బెస్ట్ ఫ్రెండ్స్ గ్రూప్ చిరు సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కొండూరు రవి మాట్లాడుతూ అత్యధిక మెజార్టీతో గెలవడం ఎంతో సంతోషంగా ఉన్నదని తెలియజేశారు ముందుగా సంక్రాంతి శుభాకాంక్షలు బెస్ట్ ఫ్రెండ్స్ గ్రూపుకు సభ్యులందరికీ తెలియజేశారు , బద్దం రాములు గౌడ్,కొండ వెంకన్న గౌడ్,దేవర రామిరెడ్డి,బద్దం శ్రీనివాస్ గౌడ్, జీడిపల్లి లింగారెడ్డి, దండంపల్లి శ్రీను,నీలం సైదులు, దండంపల్లి నరసింహ గౌడ్, నిమ్మనగోటి సైదులు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## రాఘవాపురం గ్రామంలో గ్రామ ప్రజలతో సీఐ గారు ప్రజలతో అవగాహన సదస్సు

**సీకే న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**ఆత్మకూరు మండలంలోని రాఘవాపురం గ్రామ లో ఆత్మకూర్ జఐ గారు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది అందులో భాగంగా రోడ్డు భద్రత.లి సైబర్ నేరం డ్రగ్స్ మూడు విషయాలు తెలియజేయడానికి ఆత్మకూర్ జఐ గారు రావడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గ్రామ వార్డ్ మెంబర్స్. పెద్దలు. చిన్నలు. గ్రామ యూత్ తదితులు పాల్గొన్నారు..







# మున్నేరు నీటిని పాలేరుకు తరలించే ప్రక్రియను వెంటనే నిలిపివేయాలి -అఖిలపక్ష నేతల డిమాండ్

.మున్నేరు–పాలేరు లింకు కెనాల్ శంకుస్థాపనను రద్దు చేయాలి అని బయ్యారంలో జీవో నెంబర్ 98 ప్రతుల దగ్ధం గార్ల మండలం ముల్కనూరు సమీపంలో జీవో నెంబర్ 98 ప్రకారం మున్నేరు బయ్యారం లింకు కెనాల్ నిర్మించి మున్నేరు నీటిని పాలేరుకు తరలించే ప్రక్రియను వెంటనే నిలుపుదల చేయాలని బయ్యారం అఖిలపక్ష నేతలు డిమాండ్ చేశారు.ఈరోజు ముఖ్యమంత్రి ఈ లింకు కెనాల్ కు ఖమ్మంలో జరిపే వర్చువల్ శంకుస్థాపనను వాయిదా వేసుకోవాలని అఖిలపక్ష నేతల ఆధ్వర్యంలో బయ్యారం బస్టాండ్ సెంటర్లో జీవో నెంబర్ 98 ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, సిపిఎం జిల్లా నాయకులు మండ రాజన్న, సిపిఐ(ఎంఎల్) మాస్లైన్ జిల్లా నాయకులు జగ్గన్నలు ప్రసంగిస్తూ గత 50 సంవత్సరాలుగా గార్ల, బయ్యారం, డోర్నకల్, కారేపల్లి, కామేపల్లి తదితర మండలాల సాగునీటి, తాగునీటి అవసరాలు తీర్చడం కోసం మొన్నేరు ప్రాజెక్టు నిర్మాణం చేయాలని ఉద్యమాలు కొనసాగాయని అన్నారు .రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2009లో జీవో నెంబర్ 1076 ద్వారా 131 కోట్లు ఈ ప్రాజెక్టుకు మంజూరు చేశారని, సీతారామ ప్రాజెక్టు రూపకల్పనతో మున్నేరు ప్రాజెక్టు మూల పడిందని అన్నారు. కానీ ఇప్పుడు ఎవరు అడక్కుండానే మున్నేరు జలాలని పాలేరుకు తరలించే జలదోపిడి కుట్రకు ఖమ్మం మంత్రులు పూనుకున్నారని వారు విమర్శించారు. ఒకవైపు కృష్ణానది నీళ్లు మరొకవైపు గోదావరి నీళ్లు పాలేరు రిజర్వాయర్ కు అనుసంధానం చేయబడి ఉన్నప్పటికీ ఇప్పుడు మున్నేరు నీళ్లు కూడా పాలేరుకు తీసుకెళ్లడం అన్యాయమైన చర్యని వారు విమర్శించారు. ఇప్పటికే సీతారామ ప్రాజెక్టు ద్వారా గార్ల బయ్యారం మండలాలతో సహా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రతి ఎకరానికి నీరు అందిస్తామని చేసిన వాగ్దానాన్ని విస్మరించి సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను కేవలం కృష్ణ ఆయకట్టు స్థిరీకరణకే పరిమితం చేశారని కొత్తగా ఒక్క ఎకరానికి కూడా నీళ్ళు ఇవ్వని ప్రాజెక్టుగా సీతారామ ప్రాజెక్టును మిగిల్చారని వారు విమర్శించారు.

అన్ని రకాలుగా అన్యాయానికి గురైన ఏజెన్సీ ప్రాంత ప్రజలకు సాగునీటి విషయంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.మున్నేరు నీళ్లు ఆ నదీ పరివాహక ప్రాంత ప్రజలకు, షెడ్యూల్ ప్రాంతమైన అయినా గార్ల, బయ్యారం, కామేపల్లి తదితర మండలాల ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రాజెక్టు రూపకల్పన చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి బిక్షం,ఏపూరి వీరభద్రం ,వివిధ పార్టీల నాయకులు కోనూరు యుగంధర్, బీరెడ్డి సంగయ్య, ఊడుగుల ఐలయ్య, మంగీలాల్,వీరబోయిన ఐలయ్య, శేషు ,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ చిత్రపటానికి పూలు మాలవేసి నివాళులర్పించిన పలువురు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం తిరుమలాపురం గ్రామంలోని రావుట్ల ఉపేంద్ర చారి ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసిన తెలుగు ప్రజల ఆరాధ్య దైవం, శ్రీ స్వర్గీయ శ్రీ తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి. సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలదండ వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు మంకెన రమేష్, వైస్ ఎంపీపీ గురుజాల హనుమంతరావు, బి ఆర్ఎస్ మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, వంకాయల పాటి లచ్చయ్య, ఎక్స్ ఎంపీపీ పొన్నికంటి రత్నాకర్, బండి యాకోబు, బండి రామారావు, మదర్ సాహెబ్, గోగుల నరసింహారావు, బండి రాములు, గోదా వెంకన్న, మడిపల్లి మంగారావు, మడిపల్లి రామకృష్ణ, మడిపల్లి సైదులు, చిన్న మల్లయ్య, దేవేందర్, రమేష్, పుట్ట సురేష్, సూర్నాకంటి నాగేశ్వరావు ,మరీదు రామ్ లక్ష్మణ్, చింతల రామకృష్ణ, నాగలికొశీడమాజీ సర్పంచ్ చాట్ల సురేష్, గడ్డం శీను, తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## యుగ పురుషుడు ఎన్టీఆర్ మునుపు ఎన్నడూ లేనంత పెద్ద ఎత్తున వర్ధంతి వేడుకలు.

చింతకాని వేడుకల్లో పాల్గొన్న టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వాసిరెడ్డి రామనాథం.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండల పరిధిలో అన్ని గ్రామాల్లో ఘనంగా నందమూరి తారక రామారావు ముప్పై వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.లచ్చగూడెం,నేరడ ,పాతర్లపాడు,ప్రొద్దుటూరు, బొప్పారం,చిన్నమండవ, నాగులవంచ గ్రామాల్లో టీడీపీ శ్రేణులు అన్న వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు.అదివారం ఉదయం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.చింతకాని మండల కేంద్రంలో రామాలయం సెంటర్ వద్ద జరిగిన వర్ధంతి కార్యక్రమంలో ఖమ్మం జిల్లా టీడీపీ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వాసిరెడ్డి రామనాథం పాల్గొని జండా ఎగురవేసి ఆ మహా నాయకుడికి నివాళులు అర్పించి మాట్లాడుతూ మండల కేంద్రంలో మొదటి నుండి తెలుగు దేశం కోసం పోరాటం చేస్తున్న అసలైన కార్యకర్తలు ఇక్కడ ఉన్నారు అని ఆ మహనీయుడు ఎన్టీఆర్,పార్టీ స్థాపించిన సంవత్సరంలో ఆంధ్ర రాష్ట్రం నికి ముఖ్య మంత్రి గా ఎన్నికై పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని,సినిమా రంగంలో కూడా చిన్న పాత్రలతో జీవితం మొదలు పెట్టిన వ్యక్తి సినిమా రంగాన్ని కూడా ఏక తాటిపైకి తీసుకు వచ్చి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా పాత్రలతో మోపించారు,ఈ కార్యక్రమంలో చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్,టీడీపీ పార్టీ మండల అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు,టీడీపీ గ్రామా శాఖ అధ్యక్షులు మల్లెల సత్యనారాయణ,మాజీ నీటి సంఘం అధ్యక్షులు కిలారు జగన్మోహనరావు,పెంట్యాల రామారావు,నన్నక రామారావు,టీడీపీ జానిమియా,జక్కి వీరబాబు,కూచిపూడి సతీశ్,బండి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన పంపు మోటారు బిగించిన సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్





**సీకే న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్**ఆత్మకూరు ఎం మండల కేంద్రంలోని( కొత్తగూడెం) 4 వ వార్డ్ పరిధిలోని నాగం ఇస్తారి ఇంటి ముందు గల బోరు గత సంవత్సరం కాలం నుండి పాడైపోయి నిరుపయోగంగా ఉండటం గమనించిన సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ గారు కాలనీవాసుల అవసరాల నిమిత్తం ఈరోజు రూ..45,000 (నలభై ఐదు వేల రూపాయలు) వెచ్చించి కొత్త మోటరు పంపు బిగించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది,కాలనీవాసులు పాల్గొన్నారు




## ఫెస్టివ్ గ్రేస్: ప్రగ్యా యొక్క టైమ్‌లెస్ చార్మ్

# అసలైన మహిళామణిని తట్టి లేపుతోన్న తాప్సీ!




స్టార్ హీరోయిన్ ఓ సినిమాకు సైన్ చేసిందంటే కోట్ల రూపాయలు ఖాతాలో జమ అవుతాయి. ఏ నటికి జయాపజయాలతో సంబంధం ఉండదు. సినిమాకు నష్టం వచ్చినా? లాభం వచ్చినా? భరించాల్సింది నిర్మాత మాత్రమే. అందులోనూ నేటి జనరేషన్ హీరోయిన్లలో నిర్మాత లాభాల గురించి ఆలోచించే హీరోయిన్లను వెళ్ల మీద లెక్కపెట్టవొచ్చు. సినిమా సక్సెస్ ని ..ఫెయిల్యూర్ ని బాధ్యతగా తీసుకునేది అతికొద్ది మందే. సినిమాలపై..పోషించే పాత్రల పై ఎంత ఫ్యాషన్ ఉన్నా? అప్పు డప్పుడు తమ అధీనంలో లేకుండానే కొన్ని తప్పిదాలు జరిగిపోతుంటాయి.కానీ ఇలాంటి చిన్నపాటి తప్పిదాలు గానీ, పారితోషికం ఆశించి గానీ, ఏ రోజు పనిచేయలేదంటోంది తాప్సీ. ఇండస్ట్రీలో ఎదురైన అనుభవాల నుంచి తాను తెలుసుకున్న విషయాలను అమ్మడు పంచుకుంది. పరాజయాలు , మనో వేదనలు ఎదురైన తర్వాతే ఏ దారిలో నడవాలో తెలుసుకున్నట్లు పేర్కొంది. మనసు పూర్తిగా ఏకీభవించిన చిత్రాల్లో ఉత్తమంగా రాణించగలనని .. అలాంటి కథలే ప్రేక్షకులకు బలంగా కనెక్ట్ అవుతాయని గ్రహించానంది.అప్పటి నుంచి తన అంతరాత్మ చెప్పినట్లే వింటున్నానంది. బ్యాంక్ బ్యాలెన్స్ పెంచుకోవాలంటే ఇప్పటికే చాలా సినిమాల్లో నటించి కోట్ల రూపాయలు వెనకేసేదాన్ని అంది.తనలోని నటనా సామర్థ్యం పెంచే పాత్రలపైనే దృష్టి పెట్టి పని చేస్తున్నానంది. ఎవరు నడవని కొత్త మార్గంలో నడవాలనుకుంటున్నానంది. రిస్క్ ఉన్నా సరే తీసుకోవడానికి తానెప్పుడు సిద్ధంగానే ఉంటానంది. తనలో ఉన్న అస లైన స్త్రీకి నచ్చే చిత్రాల్లో మాత్రమే పని చేస్తానంది. జీవితం పట్ల తన దృక్పథం చాలా వరకూ ఓ మహిళా కోణం నుంచే ఉంటుందంది. ఇవన్నీ ఎన్నో వైఫల్యాల తర్వాత వచ్చిన అనుభవాలుగా పేర్కొంది. కెరీర్ ఆరంభంలో ఉన్న త స్థానానికి చేరుకోవా లంటే ఎంచుకున్న పాత్రలే ఆస్థానంలో కూర్చోబెడతాయని కొందరు చెప్పారంది.కానీ వాటిలో చాలా వరకూ తాను చేసిన ఏ పాత్రలు వర్కౌట్ అవ్వలేదంది. అందుకు కారణం తన జడ్జిమెంట్ కంటే ఇతరులు జడ్జిమెంట్ కి ప్రాధాన్యం ఇవ్వడం ఓ కారణమంది. అప్పటి నుంచి వేరే వాళ్ల మాటలు వినకుండా సొంతంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలిపింది. అలా కథల ఎంపిక మొదలు పెట్టి నాటి నుంచి కెరీర్ లో మార్పు మొదలైందని తెలిపింది. అలాగే ట్రెండ్ గురించి ఎప్పుడూ పట్టించుకోనంది. ట్రెండ్ అన్నది కొన్ని నెలల పాటే కొనసాగు తుందని..ఆ తర్వాత మరో కొత్త ట్రెండ్ మొదలవుతుందంది. ఇలా ట్రెండ్ పట్టుకుని సినిమాలు చేయడం అన్నది దండగ అనేసింది తాప్సీ.



## ఫ్యాషన్ ప్రియులు దేవియాని శర్మ శైలిని మిస్ చేయకూడదు

## లోకేష్ ప్రపంచంలోకి బన్నీ.. ఎలా చూపించబోతున్నాడు?




టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తన లైనప్‌లో మరో భారీ ప్రాజెక్టును యాడ్ చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మెగా అభిమానులకు ఒక క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. సెన్సేషనల్ కోలీవుడ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో బన్నీ ఒక భారీ పాన్ ఇండియా సినిమా చేయబోతున్నారు. భోగి పండుగ రోజే ఈ క్రేజీ కాంబినేషన్‌కు సంబంధించిన అనౌన్స్‌మెంట్ రావడంతో సోషల్ మీడియా మొత్తం ఈ వార్తతో షేక్ అవుతోంది.

ప్రస్తుతం అల్లు అర్జున్ అట్లీ ప్రాజెక్టుతో బిజీగా ఉండటం వల్ల, ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందనే దానిపై క్లారిటీ ఇచ్చారు. అట్లీ సినిమా పూర్తయిన తర్వాత, అంటే 2026లో ఈ ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్లనుంది. అప్పటి వరకు లోకేష్ కూడా స్క్రిప్ట్ పనులను పూర్తి చేసి, బన్నీ కోసం ఒక పక్కా మార్క్ యాక్షన్ సినిమాను సిద్ధం చేయనున్నారు.ఈ అప్‌డేట్‌కు సంబంధించిన స్పెషల్ గ్లింప్స్ వీడియో ఇప్పుడు ఇంటర్నెట్‌లో తెగ వైరల్ అవుతోంది. అందులో బన్నీని అడవికి రాజు అయిన సింహంతో పోలుస్తూ, కొన్ని నక్కలు ఆధిపత్యం కోసం ప్రయత్నిస్తున్నట్లు చూపించారు. 'ఏఏ23' అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందనున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ గ్రాండ్‌గా నిర్మించబోతున్నారు. బన్నీ లోకేష్ కలయికలో సినిమా అంటేనే అంచనాలు హైలెవెల్లో ఉంటాయి..నిజానికి లోకేష్ కనగరాజ్ తన 'కూలీ' తర్వాత మరో తమిళ్ హీరోతో సినిమా చేస్తారని అందరూ భావించారు. కానీ సడన్ గా బన్నీతో ప్రాజెక్ట్ అనౌన్స్ చేసి అందరికీ సర్ప్రైజ్ ఇచ్చారు. ఈ సినిమాకు రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించనున్నారు. అల్లు అర్జున్ అనిరుధ్ కాంబినేషన్ కోసం ఎప్పటి నుంచో వెయిట్ చేస్తున్న ఫ్యాన్స్ కు ఇది నిజ ంగా పండగ లాంటి వార్త అనే చెప్పాలి.

లోకేష్ కనగరాజ్ తన విభిన్నమైన టేకింగ్ తో ఇప్పటికే సౌత్ ఇండియాలో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్నారు. బన్నీ లాంటి మాస్ అపీల్ ఉన్న హీరోతో ఆయన కలవడం వల్ల బాక్సాఫీస్ వద్ద రికార్డుల వేట మొదలవ్వడం ఖాయం. ప్రస్తుతం బన్నీ లైనప్ చూస్తుంటే, రాబోయే రెండు మూడేళ్ల వరకు ఆయన తన మార్కెట్‌ను మరింత పెంచుకునేలా ప్లాన్ చేసుకుంటున్నట్లు అర్థమవుతోంది.ఇక లోకేష్ కనగరాజ్ రెమ్యూనరేషన్ విషయంలో కూడా ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. రజినీకాంత్ సినిమాకు 50 కోట్లు తీసుకున్న ఆయన, ఈ సినిమా కోసం సుమారు 75 కోట్లు డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. ఒకవేళ ఇదే నిజమైతే సౌత్ ఇండియాలో అత్యధిక పారితోషికం తీసుకునే దర్శకుల జాబితాలో ఆయన చేరిపోతారు. ఏదేమైనా ఈ ఇద్దరి కలయికలో రాబోయే సినిమా ఇండియన్ బాక్సాఫీస్ వద్ద సరికొత్త ప్రకంపనలు సృష్టించడం ఖాయం.